ఏప్రిల్2026 రు. 20/-

# చైతన్యం

## సంకల్ప బలం



ప్రపంచ శాంతి కోసం శ్రీ సీతారాముల కల్యాణం



# హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రయాణిస్తున్న నౌకలు





చైతన్యం సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

వ్యవస్థాపక సంపాదకురాలు
తీగవరపు శాంతి

ఏప్రిల్ 2026

సంపుటి -15 సంచిక - 7

## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| వార్తా విశేషాలు | 7 |
| కాశీ మజిలీ కథలు | 37 |
| శ్రీ శుక మహర్షి | 39 |
| తూర్పు గోదావరి జిల్లా | 43 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 45 |
| “వేదాద్రి” శ్రీ లక్ష్మీనరసింహస్వామి | 46 |
| నాణ్యమైన ముక్తికి నాలుగు .... | 49 |


రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

మన పాఠక దేవుళ్లకు హనుమజ్జయంతి శుభాకాంక్షలు!

ఇందిరమ్మ ఇళ్లలో లబ్దిదారుల ప్రవేశానికి రంగం సిద్ధం

ఏప్రిల్, మే, జూన్ నెలల్లో లక్షమంది కొత్త ఇళ్లల్లోకి అడుగు పెట్టేవిధంగా హౌసింగ్ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రంలో ఉగాది కంటే ముందు 9,676 మంది, పండుగ రోజుమరో 900 మంది లబ్ధి దారులు కొత్త ఇళ్లలోకి అడుగు పెట్టారు.

అమరావతి బిల్లుకు పార్లమెంట్ ఆమోదం ... రైతుల హర్షం

పార్లమెంట్ ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు ఆమోదం పొంది, చట్టం అయ్యింది. అమరావతి రైతులు హర్షం వ్యక్తం చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. లోక్ సభలో ఈ బిల్లు ఇప్పటికే ఆమోదం పొందింది. తాజాగా రాజ్యసభ మూజువాణి ఓటుతో బిల్లును పాస్ చేసింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర అనంతరం ఈ బిల్లు చట్టం కానుంది. అమరావతి కి చట్టబద్ధత బిల్లు రాజ్య సభలో ప్రవేశ పెట్టడం ఆ ప్రాంత రైతుల విజయమని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు.

చీఫ్ జస్టిస్ ఫోన్ చేసినా సాయం ఆలస్యమేనా? సుప్రీం

'సర్' విధుల్లో ఉన్న జ్యుడిషియల్ అధికారులను నిర్బంధించడం తీవ్ర వివాదాస్పద-మైంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు .. రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ ఐ ఏ తో దర్యాప్తు జరిపించాలని ఎన్నికల సంఘానికి అత్యు-న్నత న్యాయస్థానం సూచించింది.

ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం .. ఎల్ డీ ఎఫ్

అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తే, ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం కేటాయిస్తామని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్ డీ ఎఫ్ ) పార్టీ ప్రకటించింది.

ప్రస్తుత భారత పరిస్థితులు బహుముఖంగా ఉన్నాయి. 2026 నాటికి 142 కోట్లకు పైగా జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన, వేగంగా అభి-వృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలుస్తోంది .29 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు కలిగి , పార్లమెంటరీ వ్యవస్థ పాలన ఉన్న ఒక సమాఖ్య. ఎక్కువ సైనిక సామ-ర్థ్యం కలిగి ఉన్న దేశాలలో ఒకటిగా అణ్వాస్త్ర సామర్థ్యం కలిగిన దేశాలలో ఒక ముఖ్య మైన ప్రాంతీయ శక్తిగా ఉంది.

ఇందులో స్త్రీల జనాభా సుమారు 70 కోట్లకు పైగానే (సుమారు 48 -- 49 %) ఉంటుంద . అంటే దాదాపుగా సగానికి చేరువలో ఉంది. అయినా రాజకీయ పదవు-లలో(పార్లమెంట్ చట్ట సభల్లో) స్త్రీల ప్రాతినిధ్యం తక్కువగానే ఉంది. చారిత్రకంగా స్త్రీల ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నా, రిజర్వేషన్ల కారణంగా అది 33%(మూడో వంతు) రిజర్వేష-న్ బిల్లు ఆమోదం పొందింది. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నప్పటికీ, పురుషుల తో పోలిస్తే ఇంకా తక్కువగానే ఉంది. ఇప్పటికి రాజకీయ పదవులలో పురుషుల సంఖ్యా అత్యధికంగా ఉంది.

## పురుషాధిక్యత

భారతదేశంలో (ప్రపంచం లో కుడా) పురుషాధిక్యత అనేది శతాబ్దాలుగా వస్తున్నసామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక పరమైన అంశం. పురుషాధిక్యత అంటే సమాజములో పురుషులు అత్యున్నత స్థానంలో ఉంటూ, నిర్ణయాధికారాలన్నీ వారి చేతుల్లోనేవుంచుకోవడం, కుటుంబం, ఆస్తి, మరియు సామాజిక వ్యవహారాలలో స్త్రీల కంటే పురుషులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం.

### పురుషాధిక్యత అంటే వాటి లక్షణాలు:

పితృస్వామ్య వ్యవస్థ: కుటుంబం యొక్క ప్రధాన నిర్ణయాలు తండ్రి లేదా కొడుకు తీసుకుంటారు. వంశపారంపర్యంగా ఇంటి పేరు, ఆస్తి కొడుకుకే సంక్రమిస్తాయి.
లింగ వివక్ష: చిన్నతనం నుండి లింగ వివక్ష ఉంటుంది. అబ్బాయిలకు అమ్మాయిలకు భిన్నమైన పెంపకం ఉంటుంది. పురుషులుకుటుంబ పోషకులుగా, మహిళలు గృహిణులుగా పరిగణించబడతారు. మహిళల పనికి గుర్తింపు తక్కువ. స్త్రీలపై హింస, లైంగిక వేధింపులు, ఆసిడ్ దాడులు వంటివి స్త్రీలను అణచివేయడానికి జరిగే ప్రయత్నాలు.

మన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలూ స్త్రీలను తక్కువ చేసి చూపిస్తాయి. ముఖ్యంగా విద్య లేకపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ విద్యపై అవగాహన తక్కువగా ఉండడం కూడా కారణంగా చెప్పవచ్చు. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వల్ల స్త్రీలు పురుషులపై ఆధారపడడం వల్ల వారికి నిర్ణయాధికారం తగ్గుతుంది. ఈ రోజుల్లో ఆర్థికంగా ఆధారపడకపోయినా కూడా చాలా మంది అలాగే ఉంటున్నారు.

ప్రస్తుత కాలంలో చట్టపరమైన చర్యలు (వరకట్న నిషేధ చట్టం, గృహ హింస నిరోధక చట్టం), మహిళా విద్య మరియు ఉద్యోగావకాశాల వల్ల పరిస్థితులు మారుతున్నాయి. అయినప్పటికీ సమాజంలో లోతుగా పాతుకుపోయిన పురుషాధిక్య ధోరణి పూర్తిగా పోలేదు. పురుషాధిక్యతను తొలగించడానికి విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు లింగ సమానత్వం గురించి అవగాహన పెంచడం చాలా అవసరం. పురుషులు, స్త్రీలు సమానమనే భావన చిన్నతనం నుండే అలవర్చాలి. ఈ కారణాల వల్ల ముఖ్యంగా స్త్రీలు వివాహానికి సుముఖత చూపించడం లేదనేది నిర్వివాదాంశం.

## 85 వేల H1 బీ వీసాల ఎంపిక ప్రక్రియ పూర్తి

కొత్త ఆర్థిక సంవత్సరం 2027 కు సంబంధించి నిర్దేశిత కోటా ప్రకారం 85 వేల H 1 బీ వీసాలకు లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు అమెరికా పౌరసత్వం, వలస సేవల సంస్థల (యూ ఎస్ సీ ఐ ఎస్ ) ప్రకటించింది. అలాగే సాధారణ ఉన్నత డిగ్రీల ఎంపిక లాటరీలు కూడా పూర్తి చేసినట్లు తెలిపింది. పని చేసే సంస్థలకు ఈ జాబితాను అందించామని, వారు H 1 బీ వీసా కు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది. ఏప్రిల్ 1 నుంచి 90 రోజుల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.
20 గంటలకు పైగా జరిగిన చర్చలు ఎలాంటి పురోగతి లేకుండా ముగిసిన, రెండు వారాల

కాల్పుల విరమణ తర్వాత, ఇరాన్‌పై తమ కొత్త వ్యూహంగా అభివర్ణిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనలో, అంతర్జాతీయ చమురు రవాణా లో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి దిగ్బంధం గురించి వ్యూహాత్మకంగా ప్రతిపాదించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనలో, అంతర్జాతీయ చమురు రవాణా లో అత్యంత కీలకంగా జరిగే అవకా-శముందా? అనే విషయాలను ఎలా చూడాలి? ఇరాన్, అమెరికా పరిమిత ఉద్రిక్తత దిశగా పయనిస్తున్నాయా? లేదంటే, విస్తృత స్థాయి యుద్ధానికి దిగబోతున్నాయా? దీని  వెనుక అమెరికా వ్యూహం?

అమెరికా ., ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు / యుద్ధ పరిస్థితుల్లో భారత దేశం ప్రత్యామ్నాయ సమతుల్య దౌత్యం మరియు తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తూనే, పశ్చిమ ఆసియాలో తన వ్యూహాత్మక ప్రయోజనాలను, చమురు సర-ఫరాను మరియు అక్కడ ఉన్న భారతీయ పౌరుల భద్రతను కాపాడుకోవడమే లక్ష్యంగా భారత్ వ్యవహరిస్తోంది.

ఇరు దేశాలు యుద్ధం విరమించి, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. అమెరికాతో బలమైన రక్షణ సంబంధాలు ఉన్నప్పటికి, ఇరాన్ తో చమురు మరియు చాబహార్ ఓడరేవు వంటి కీలక సంబంధాలను భారత్ వదులుకోలేదు. అంతే కాదు ఆ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయ పౌరులు మరియు కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. చమురు ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక ప్రభావాన్ని తగ్గించుకో-వడానికి భారత్ ప్రయత్నిస్తోంది.

మొత్తం మీద ఇరాన్ --అమెరికా వివాదంలో భారత్ ఎవరి పక్షాన చేరకుండా తన దేశ ప్రయోజనాలే పరమావధిగా దౌత్యపరమైన చర్యలు చేపడుతోంది.

ప్రపంచ యుద్ధాలు జరిగినా, రాజకీయ నాయకులు చదరంగం ఆటలా-డుతున్నట్లుగా ఇతర దేశాలతో ఆధిపత్య పోరుకు సిద్ధమయ్యేవారు అవుతూనే ఉన్నారు. రాజకీయ  నాయకులు కొందరు  అధికార దాహంతో చదరంగంలో పావులను కదుపు-తున్నట్లు సైని కులను ఇతర దేశాల మీదకు ఉసిగొల్పుతునారు. నష్టపోయేది ఎప్పుడూ చరంగంలోని పావులతో మొదలయ్యి, ఒక్కొక్కటీ ఎగిరిపోయినట్లు సామాన్య మానవుల ప్రాణాలు, జీవితాలే హరించుకుపోతాయి అనడంలో సందేహం లేదు. అందుకే ఎప్పుడూ దేశాధిపతి చాలా ముఖ్యం. ప్రజల జీవితాలు దేశాధిపతి తెలివి-తేటల మీద, రాజకీయ చతురత మీద ఆధారపడి ఉంటుందన-డంలో సందేహం లేదు.

సర్వేజనా సుఖినోభవంతు



తీగవరపు శాంతి

# వార్తా విశేషాలు

## దేశంలో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై విస్తృత చర్చ

దేశంలో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై విస్తృత చర్చ జరుగుతోంది. లోక్ సభ, శాసన సభల్లో నియోజకవర్గాల పెంపుతో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు జరిగే లాభ నష్టాలపై పలు రాజకీయ పార్టీల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దక్షిణాదికి నష్టం కలుగుతుందని ఆయా రాష్ట్రాల రాజకీయ పార్టీల నేతలు అభ్యంతరం తెలుపుతుండగా, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం దక్కుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్తోంది. జనాభా ప్రాతిపదికన లోక సభ, శాసనసభ స్థానాల సంఖ్యని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రక్రియే నియోజకవర్గాల పునర్విభజన. అయితే ఈ ప్రక్రియతో ఉత్తరాది-దక్షిణాది రాష్ట్రాల మధ్య నియోజక వర్గాల సంఖ్యలో వచ్చే వ్యత్యాసం, రాజకీయంగా, సామాజికంగా సమతుల్యత పై పడే ప్రభావం లాంటి అంశాలపై దేశ వ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం లోకసభలో 543 నియోజకవర్గాలు ఉండగా, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ సంఖ్య 8 వందలకు పైగా మారే అవకాశం ఉంది. అలాగే రాష్ట్రాల శాసన సభ స్థానాలు కూడా పెరుగుతాయి. ఐతే జనాభా ప్రాతిపాదికన పునర్విభజన ప్రక్రియ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని కొన్ని రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల నేతల వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ...పునర్విభజన రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అనీ, 2026 తర్వాత ఇది అనివార్యం అనీ చెప్పారు. జనాభా ప్రాతిపదికన వివిధ వర్గాల ప్రజల స్వరం పార్లమెంటులో బలంగా వినిపించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా, అందరితో సంప్రదింపులు జరిపి పారదర్శకంగా పునర్విభజన ప్రక్రియను చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తుందని, ఏ రాష్ట్రానికి నష్టం కలగదని చెప్తున్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలోని వివిధ పార్టీల నాయకులు దీనిని వ్యతిరేకిస్తున్నారు. కుటుంబ నియంత్రణను కట్టుదిట్టంగా అమలుచేయడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా తగ్గడంతో లోక్ సభలో ఇప్పుడున్న ప్రాతినిధ్యం తగ్గి, సీట్లు కోల్పోయే అవకాశం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఇప్పుడు అన్యాయం జరిగే పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అంశంపై స్పందిస్తూ...రాష్ట్రాలతో సరైన సంప్రదింపులు జరపకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని చూస్తోందని ఆరోపించారు. తమ రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లినా లేదా దక్షిణాది రాష్ట్రాలు ప్రభావితమైనా తమిళనాడు ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా తమిళనాడు , ఇతర దక్షిణాది రాష్ట్రాలు గతంలో జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ చర్యలను పాటించాయని, అయితే ఇప్పుడు దానివల్ల నష్టపోయేలా ఉన్నాయనీ అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, స్టాలిన్....డీలిమిటేషన్ ను వ్యతిరేకించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని, సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న హైబ్రీడ్ నమూన ఎక్కడా లేదన్నారు. అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇలా ఉండగా, డీలిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మిత్ర పక్ష సమావేశం ఢిల్లీలో జరగనుంది. విపక్షాల ఉమ్మడి వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది.

## డెహ్రాడూన్ లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశ మౌలిక సదుపాయాల కల్పనలో మైలురాయిగా నిలిచే ఈ ప్రాజెక్టును సుమారు 12 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించారు. 213 కిలోమీటర్ల పొడవైన ఈ ఆరు వరుసల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్ అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయం విప్లవాత్మకంగా తగ్గనుంది. ప్రస్తుతం ఢిల్లీ నుండి డెహ్రాడూన్ చేరుకోవడానికి ఆరు గంటలకు పైగా సమయం పడుతుండగా, ఈ కొత్త కారిడార్ ద్వారా కేవలం రెండున్నర గంటల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల గుండా సాగే ఈ రహదారి రవాణా రంగానికి కొత్త ఊపునివ్వడమే కాకుండా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి భారీగా దోహదపడనుంది. ఈ ప్రాంతంలో వాణిజ్యం, వ్యాపారం, పారిశ్రామిక వృద్ధిని పెంచే ఇలాంటి ప్రాజెక్టులను అభివృద్ధికి కొత్త ద్వారాలు అని ప్రధానమంత్రి అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడం, సామాజిక న్యాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లుపై మట్లారు. నారీ శక్తి వందన అధినియమ్కు ప్రతిపాదించిన సవరణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కోరారు. నారీ శక్తి వందన అధినియమ్, డీలిమిటేషన్ బిల్లుపై చర్చించడానికి ఈ నెల 16 నుండి మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళా రిజర్వేషన్కు సంబంధించి కొనసాగుతున్న ప్రయత్నాలలో తల్లులు, సోదరీమణులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి దామోదర రాజనర్సింహ

పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వైద్యారోగ్య శాఖ దామోదర రాజానర్సింహా అన్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహ,వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు.... ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ.. పఠాన్ చెరు నియోజకవర్గానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పటాన్ చెరు రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాట శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని..అందరూ కలిసి మెలిసి పని చేయండి పటాన్ చెరు కాబోయే ఎమ్మెల్యే కాట శ్రీనివాసే అని అన్నారు.కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడ్డది కార్యకర్తలేనని భరోసా ఇచ్చారు.ఆలస్యం అయినా కాంగ్రెస్ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు.మరో మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.సంగారెడ్డి జిల్లాకి BHEL, BDL, ODF, IIT హైదరాబాద్ తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

## 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా  కేంద్ర ప్రభుత్వం చర్యలు

:మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో మంత్రి ఆదివారం  పాత్రికేయులతో మాట్లాడారు. చట్టసభలలో మహిళలకు ప్రాధాన్యత కల్పించడానికి ఈ పార్లమెంట్ సమావేశాల్లో రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం  ప్రవేశపెట్టనుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ముఖ్యమంత్రితో  గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్  సమావేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ పి. దోర్జే గ్యాంబా అమరావతిలో ఆదివారం  మర్యాద పూర్వకంగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ, సమర్థ నీటి నిర్వహణ చర్యలపై ముఖ్యమంత్రి వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో  జల వనరుల వివరాలను రియల్ టైమ్ గవెర్నెన్స్ లో నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాగే వరద జలాల వినియోగం, నదుల అనుసంధాన ప్రణాళికలపై కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సరిహద్దులో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు సమస్యను దోర్జే గ్యాంబా సమావేశంలో ప్రస్తావించారు. గత వరదల్లో కట్ట దెబ్బతినడంతో రెండు రాష్ట్రాల్లో వరదలు సంభవించాయని గుర్తు చేశారు. పెద్దవాగు ప్రాజెక్టు కట్టను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.


## అంబేద్కర్ 135వ జయంతి

భారతరత్న, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ భీమ్ రావ్  రాంజీ అంబేద్కర్ 135వ జయంతి ఈరోజు, ఈ సందర్భంగా దేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. దేశంలో సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన డాక్టర్ అంబేద్కర్ 1891వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన ప్రస్తుత మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని 'మౌ" అనే గ్రామంలో జన్మించారు. కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యనభ్యసించారు.  తదనంతరం భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, వెనుకబడిన వర్గాల, సామాజిక, రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ రూపకల్పన కోసం కృషి చేశారు. 1956 డిసెంబర్ 6వ తేదీన తన 65వ సంవత్సరంలో అంబేద్కర్ తుదిశ్వాస విడిచారు. ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం మరణానంతరం అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"తో సత్కరించింది.

## రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ విధానం

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నస్తూర్పల్లి గ్రామంలో నిర్వహించిన రైతు ఉత్సవాల్లో ముఖ్యమంత్రి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయంగా 40 లక్షలమంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయం పండుగ కావాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని, అందుకే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే 25.35 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు..

## క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ప్రారంభం



ఆంధ్రప్రదేశ్ అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభిస్తారు. గన్నవరంలోని మేధా టవర్స్ తో పాటు రాజధాని అమరావతిలోని ఒక ప్రైవేటు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 1ఎస్, 1 క్యూ పేరిట ఏర్పాటు అవుతున్న రెండు వేర్వేరు క్వాంటం సాంకేతికత నిర్ధారణ, ధృవీకరణ సదుపాయాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ అధ్యాపకులు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, అంకుర సంస్థల ప్రతినిధులు, నిపుణులు హాజరు కానున్నారు. అలాగే వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి దృశ్య మాధ్యమం విధానంలో దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి భవన్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మర్యాదపూర్వక భేటీ



తమిళ నూతన సంవత్సరం 'తమిళ్ పుత్తాండు' సిక్కుల పండుగ 'బైసాఖీ' పర్వదినాలను పురస్కరించుకుని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు భేటీ అయ్యారు. ఉపరాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ సమావేశంలో ఇరువురు నేతలు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాబోయే కాలం దేశప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందాన్ని ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తమిళ్ పుత్తాండు పండుగ విశిష్టతను నేతలు చర్చించారు. మన పూర్వీకుల జ్ఞానానికి, సంప్రదాయాలకు, కుటుంబ విలువలకు ఈ పండుగ అద్దం పడుతుందని వారు అభివర్ణించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఒకే సమయంలో జరుగుతున్న ఈ నూతన సంవత్సర వేడుకలు భారతదేశ సాంస్కృతికవైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని ఈ వేడుకలు మరింత బలోపేతం చేస్తాయన్నారు.

## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఏకగ్రీవ ఎన్నిక.. హరివంశ్ కు ప్రధాని మోదీ ప్రశంసలు

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా హరివంశ్ నారాయణ్ సింగ్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. హరివంశ్ అనుభవం, సంయమనం సభ గౌరవాన్ని మరింత పెంచుతాయని ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. సభను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని ప్రశంసించారు. గత రెండు పర్యాయాలుగా ఆయన చూపిన నిష్పాక్షికత, రాజ్యసభ పనితీరును మెరుగుపరచడంలో ఆయన చేసిన కృషిని ప్రధాని మోదీ గుర్తుచేశారు. సభకు వెలుపల ప్రజల మధ్య ఉంటూ ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో ఆయన పోషిస్తున్న పాత్ర ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తోందని ప్రధాని అన్నారు. ప్రజా సేవలో ఉన్నవారు బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో ఆయనను చూసి నేర్చుకోవాలని

## లోక్సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, డీలిమిటేషన్కు సంబంధించిన రెండు బిల్లులపై చర్చ

131వ రాజ్యాంగ సవరణ బిల్లు, డీలిమిటేషన్ కు సంబంధించిన మరో రెండు బిల్లులపై లోక్సభలో రెండవ రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ లో అధికార, ప్రతిపక్ష సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. చర్చ సందర్భంగా సభ్యుల నిరసనలు, ప్రతివాదనలతో సభ కార్యకలాపాలకు పలుమార్లు అంతరాయం కలిగింది. మహిళ రిజర్వేషన్ బిల్లును నిన్న రాత్రి నోటిఫై చేయడంపై లోక్ సభలో ప్రతిపక్ష ఎంపీలు  ఈ ఉదయం సభలో అభ్యంతరం తెలిపారు. చర్చకు ముందే నోటిఫై చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ తర్వాత బిల్లుపై డీఎంకే ఎంపీ కనిమొళి చర్చను ప్రారంభించారు. ఇదిలా ఉండగా, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ మధ్యాహ్నం లోక్సభలో ప్రసంగించనున్నారు. అలాగే సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షా డీలిమిటేషన్ పై సమాధానం ఇవ్వనున్నారు. అనంతరం బిల్లులపై ఓటింగ్ జరగనుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై లోక్ సభలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై లోక్సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చారిత్రాత్మక రాజ్యాంగ సవరణ బిల్లుపై సభలో సుదీర్ఘ చర్చ జరిగిందని, ఇది ఒక కొత్త రికార్డుకు వేదికైందని అమిత్ షా పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును మార్చే ఈ బిల్లుపై సభ్యులు కనబరిచిన ఉత్సాహం అభినందనీయమని కొనియాడారు. లోక్సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ఈ కీలక బిల్లుపై మొత్తం 133 మంది సభ్యులు తమ గళాన్ని వినిపించారని తెలిపారు. వీరిలో ఏకంగా 56 మంది మహిళా ఎంపీలు ఉండటం విశేషమని, పార్లమెంటరీ చరిత్రలో ఇదొక రికార్డు అని స్పష్టం చేశారు. నారీ శక్తికి సముచిత స్థానం కల్పించే దిశగా మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## గతంలో డీలిమిటేషన్ను అడ్డుకున్న కాంగ్రెస్.. ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదు: అమిత్ షా

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై లోక్సభలో జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. గతంలో డీలిమిటేషన్ ప్రక్రియను నిలిపివేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు మళ్ళీ అదే పంథాను కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. 1972లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో లోక్సభ స్థానాలను 525 నుండి 545కి పెంచిన తర్వాత, డీలిమిటేషన్ను నిలిపివేసిందని అమిత్ షా గుర్తు చేశారు. అనంతరం 1976లో ఎమర్జెన్సీ సమయంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ప్రక్రియను కాంగ్రెస్ పూర్తిగా నిలిపివేసిందన్నారు. అప్పట్లో డీలిమిటేషన్ను అడ్డుకున్న వారే, ఇప్పుడు మహిళా బిల్లు విషయంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు.

## లోక్ సభలో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను వెనక్కి తీసుకోవాలి: డీఎంకే ఎంపీ కనిమొళి

లోక్ సభలో ప్రవేశపెట్టిన మూడు బిల్లులను వెనక్కి తీసుకోవాలని, జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేయాలని డీఎంకే ఎంపీ కనిమొళి డిమాండ్ చేశారు. ఈ అంశం పై రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. డీలిమిటేషన్పై లోక్ సభలో రెండవ రోజు కొనసాగుతున్న చర్చలో కనిమొళి మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై మొదట రాష్ట్రాల శాసనసభల అభిప్రాయం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కనీసం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎంపీలు, రాజకీయ పార్టీలను సంప్రదించలేదన్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఈ బిల్లుపై పార్లమెంట్ లో చర్చను ఆపాలని కోరినప్పటికీ ప్రభుత్వం రెండు వారాలు కూడా ఆగలేపోయిందన్నారు. ప్రస్తుతం ఉన్న 543 మంది సభ్యులతో రిజర్వేషన్ ఎందుకు ఇవ్వలేరని ప్రశ్నించారు. జనాభా నియంత్రణ పాటించిన తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ ప్రక్రియతో నష్టం కలుగుతుందని కనిమొళి అన్నారు. రాజకీయ లబ్ది కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చారని విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లును డీఎంకే వ్యతిరేకిస్తోందని కనిమొళి స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు.. మూడు కీలక బిల్లులపై లోక్‌సభలో చర్చ

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు కీలక బిల్లులపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు 2026, నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) బిల్లు 2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు 2026లపై చర్చ జరుగుతోంది. లోక్‌సభ స్థానాల పెంపు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు ప్రకారం.. లోక్‌సభలోని మొత్తం స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుండి 850కి పెంచాలని ప్రతిపాదించారు. ఇందులో రాష్ట్రాల నుండి 815 మంది సభ్యులు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 మంది సభ్యులు ఎన్నికవుతారు. 2023లో ఆమోదం పొందిన 'నారీ శక్తి వందన్ అధినియం' ప్రకారం, జనాభా గణన తర్వాతే రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. అయితే, ఆ ప్రక్రియకు చాలా సమయం పడుతుందనే ఉద్దేశంతో, అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేపట్టి, మహిళా రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయడమే ఈ కొత్త బిల్లుల ప్రధాన ఉద్దేశం. దక్షిణ భారత్ సీట్లపై అమిత్ షా క్లారిటీ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందనే విపక్షాల ఆందోళనలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. పునర్విభజన తర్వాత ఏ రాష్ట్రంలోనూ సీట్లు తగ్గవని, పైగా పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణ రాష్ట్రాల బలం 129 ఉండగా, కొత్త ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 195కి పెరుగుతుందని అమిత్ షా వివరించారు. లోక్ సభలో జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం అది వారి హక్కు అని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ఈ హక్కును కాలరాయడంలో రాజకీయ వ్యవస్థ అంతా దోషిగా ఉందని, ఇప్పుడు ఈ బిల్లు ద్వారా ఆ తప్పును సరిదిద్దుకుంటున్నామని వ్యాఖ్యానించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఇప్పటికే వేల సంఖ్యలో మహిళలు నాయకత్వం వహిస్తున్నారని, వారు చట్టసభల్లోకి వస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తరపున చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని గుర్తు

చేశారు.

ప్రస్తుతమున్న 543 సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను తక్షణమే ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుల గణన చేపట్టకుండా, పాత జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేయడం ద్వారా ఓబీసీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆమె విమర్శించారు. కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, ఇతర ప్రాంతాల్లో కూడా మహిళా రిజర్వేషన్లు వర్తించేలా చట్ట సవరణలు ఈ బిల్లులో పొందుపరిచారు. నియోజకవర్గాల వారీగా మహిళలకు కేటాయించే సీట్లను నిర్ణయించే బాధ్యతను కొత్తగా ఏర్పాటు చేయబోయే 'డీలిమిటేషన్ కమిషన్'కు అప్పగించనున్నారు.

## నవ భారత నిర్మాణంలో మహిళలే కీలకం: ప్రధాని మోదీ

భారత నారీ శక్తిని కీర్తిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. మన తల్లులు, సోదరీమణులు, కుమార్తెల సంకల్పం, నిష్ఠ ప్రతి రంగంలోనూ ప్రతిబింబిస్తున్నాయని కొనియాడారు. అదే నవ భారత కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు కేవలం గృహిణులు మాత్రమే కాదని, వారు సమస్త దేవతల శక్తుల సమష్టి రూపమని అభివర్ణించారు. స్వశక్తితో విశ్వాన్ని సృష్టించగలిగే సామర్థ్యం వారిలో ఉందని ప్రశంసించారు. సేవా రంగం నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు ప్రతి చోటా భారతీయ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని అభినందించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషిస్తోందని, వారి అంకితభావమే దేశానికి అసలైన బలమని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## మహిళా రిజర్వేషన్ల అమలును ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోంది: కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్

2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కేంద్రం నిన్న రాత్రి నోటిఫై చేయడంపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంతకాలం ఎందుకు నోటిఫై చేయలేదన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఈ పరిణామాలు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ బిల్లును ఉపసంహరించుకుని, అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఏకాభిప్రాయం ద్వారా లోపాలను సరిదిద్ది మహిళలకు త్వరగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై లోక్ సభలోనూ మాట్లాడే ప్రయత్నం చేశారు. అయితే లోక్ సభ స్పీకర్ ఇందుకు అనుమతించలేదు.

## మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టకూడదు: ఎంపీ శశిథరూర్

మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టకూడదని, రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ డిమాండ్ చేశారు. లోక్ సభలో బిల్లులపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజనతో తొందరపాటుతో ఆమోదించలేమని, దీనికి విస్తృతమైన చర్చ అవసరమన్నారు. లోక్సభ సభ్యుల సంఖ్య 800 దాటితే, ప్రతి సభ్యునికి మాట్లాడే సమయం తగ్గిపోతుందని, దీనివల్ల సభ పనితీరు మందగిస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పెంచితే, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణ భారత రాష్ట్రాలు లోక్సభలో ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని శశిథరూర్ అన్నారు. ప్రస్తుత బిల్లుతో పెద్ద, చిన్న రాష్ట్రాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందన్నారు.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం: ఎన్.రామచందర్ రావు

'నారీ శక్తి వందన్ అధినియం' ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్లోని ఓ ప్రైవేటు కాలేజీలో  ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక 'సాండ్ ఆర్ట్' కార్యక్రమంలో రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ల కోసం దేశంలోని మహిళలు గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఆ కలను ప్రధాని నరేంద్ర మోదీ సాకారం చేశారన్నారు. మహిళా సాధికారత దిశగా ఇది విప్లవాత్మక నిర్ణయమని కొనియాడిన రామచందర్ రావు.. 2023లో చట్టంగా మారిన ఈ రిజర్వేషన్లు, రాజ్యాంగ సవరణ ద్వారా 2029 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

## పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అశాస్త్రీయమంటూ వ్యాఖ్యానించిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యకు వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళనకు దిగారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ ప్రక్రియపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ.. బీజేపీ ఎంపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది తెలంగాణ ప్రజల పోరాటాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని, ఎంపీ తేజస్వి సూర్య తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు నినాదాలు చేశారు. రాష్ట్ర గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన తన పార్టీ ఎంపీని వారించడంలో కిషన్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలని, బీజేపీ నాయకత్వం దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎంపీలు పట్టుబట్టారు.  మరోవైపు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఇరాన్ నుండి 2,361 మంది భారతీయుల సురక్షిత తరలింపు: విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

# మహిళా రిజర్వేషన్ల బిల్లు వీగిపోవడంతో అధికార, విపక్ష నేతల విమర్శలు, ప్రతివిమర్శలు




మహిళా రిజర్వేషన్ల అమలుకోసం ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడానికి కారణం విపక్షాలేనని ఆరోపిస్తూ... అధికార పక్షం, డీలిమిటేషన్ తో ముడిపెట్టడంతోనే బిల్లు ఆమోదం పొందలేదని ఆరోపిస్తూ విపక్షాలు .. దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి. ఇటు రాష్ట్రంలోనూ ఇరుపక్షాలు పోటాపోటీ నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మహిళలు ఎదురుచూసినట్లు మహిళా రిజర్వేషన్ల అమలు దిశగా పడ్డ అడుగులు నిలిచిపోయాయి. లోక్సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించకపోవడంతో బిల్లు వీగిపోయింది. 298 ఓట్లు అనుకూలంగా వచ్చినా, 230 ఓట్లు వ్యతిరేకంగా పడటంతో రాజ్యాంగబద్ధమైన అడ్డంకిని అధిగమించలేకపోయింది. దీంతో 2029 ఎన్నికల నాటికి అమల్లోకి రావాల్సిన మహిళా కోటా మళ్ళీ అనిశ్చితిలో పడింది. కాగా.. బిల్లు వీగిపోవడానికి మీరంటే.. మీరు



Rahul Gandhi, Leader of the Opposition

కారణమంటూ అధికార విపక్షాలు విమర్శలు, ప్రతివిమర్శలకు దిగాయి. దిల్లీ నుంచి గల్లీ దాకా పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించడానికి రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ప్రయత్నించింది. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి నాయకత్వంలో వందలాది మంది మహిళా కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నివాసంవైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లేందుకు మహిళా నేతలు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దీంతో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల తీరును నిరసిస్తూ మహిళా కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు

చేశారు. మరోవైపు ఈ ఆందోళనలో పాల్గొనకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు




శిల్పారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతుంటే పోలీసులతో అణచివేయాలని చూడటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. మహిళలకు దక్కాల్సిన రిజర్వేషన్లను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే వరకు తమ పోరాటం ఆగదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. శాంతియుత నిరసనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కించపరచటమేనని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్పై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైందని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదన హైబ్రీడ్ కాదని, క్రాస్ బ్రీడ్ అని హరీశ్ రావు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్లమెంటులో విభేదించినట్లు కనపడ్డాయనీ, మహిళలకు తీరని ద్రోహం చేశాయని విమర్శించారు. మహిళా బిల్లుకు నిజంగా చట్టబద్ధత కల్పించాలనుకుంటే దాన్ని డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టేవారు కాదనీ హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఇండియా అమెరికా ట్రేడ్ డీల్ కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో PCC అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమన్నారు. మహిళా బిల్లు వీగిపోవడానికి విపక్ష నేతలే కారణమన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు బీజేపీ వ్యూహాలు సిద్ధం చేస్తుండగా... మహిళా బిల్లు మాటున డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టేందుకు BJP ప్రయత్నిస్తోందనే వాదనను కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి సిద్ధమవుతోంది.

## పార్లమెంట్లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు కనిపిస్తోంది: హరీశ్ రావు

పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు కనిపిస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ నెల 20న కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్న సీనియర్ నేత జీవన్ రెడ్డితో వారు సమావేశం అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. రాజకీయ విలువలున్న జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపు వస్తుందన్నారు.

# ఇరాన్ నుండి 2,361 మంది భారతీయుల సురక్షిత తరలింపు: విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు ఇరాన్లో చిక్కుకున్న 2,361 మంది




భారతీయ పౌరులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చినట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. వీరిలో 2,060 మంది ఆర్మేనియా మీదుగా, 301 మంది అజర్బైజాన్ మార్గంలో భారత్కు చేరుకున్నారని వివరించారు. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతిస్తున్నట్లు రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. శాంతి స్థాపన కోసం తీసుకునే ప్రతి చర్యను న్యూఢిల్లీ సమర్థిస్తుందని స్పష్టం చేశారు. పొరుగు దేశాలకు ఇంధన సరఫరా గురించి వివరిస్తూ, మార్చిలో బంగ్లాదేశ్కు 22 వేల మెట్రిక్ టన్నుల హై-స్పీడ్ డీజిల్, గత నెలలో శ్రీలంకకు 38 వేల మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను అందించినట్లు తెలిపారు. మారిషస్లో ఇంధన పరిస్థితులను మెరుగుపరచడానికి ఆ దేశంతో ప్రభుత్వ స్థాయి ఒప్పందాన్ని ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నట్లు వెల్లడించారు. నేపాల్కు కూడా నిరంతరాయంగా ఇంధన సరఫరా కొనసాగుతోందని, పశ్చిమాసియా సంక్షోభ సమయంలో భారత్ అందించిన సహకారాన్ని పొరుగు దేశాలు అభినందించాయని చెప్పారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా అంశంపై రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, దీనికి సంబంధించిన అభ్యర్థనను న్యాయపరమైన, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల ద్వారా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్లోని కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలని భారత్ భావిస్తున్నట్లు పునరుద్ఘాటించారు. పరారీలో ఉన్న నీరవ్ మోదీ అప్పగింత విషయమై బ్రిటన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని, ఈ అంశం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉందని వివరించారు. చట్టం నుండి తప్పించుకున్న వారిని తిరిగి దేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి 33వ వాతావరణ మార్పుల సదస్సు (COP33) నుండి భారత్ వైదొలిగిందని రణధీర్ జైస్వాల్ ధ్రువీకరించారు. వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని, అయితే వాతావరణ మార్పుల విషయంలో అంతర్జాతీయంగా తాము చేసుకున్న ఒప్పందాలకు, లక్ష్యాలకు భారత్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరగదు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయన్న ప్రచారంలో నిజం లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండానే పునర్విభజన ప్రక్రియ కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్య పెరిగినప్పుడు, దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందనే భయంతోనే ప్రతిపక్షాలు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు.



రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో లేనిపోని ఆందోళనలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా పాలన ప్రజలకు మరింత చేరువవుతుందని, అభివృద్ధి పనుల్లో వేగం పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు

తెలంగాణాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ పునరుద్ధరణ పనులను పూర్తిగా శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి నిన్న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న



కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. .... బ్యారేజి దీర్ఘకాలిక మనుగడను దృష్టిలో పెట్టుకుని వివధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఐఐటీ నిపుణుల సహకారంతో అధునాతన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆస్పత్రులను ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు



తెలంగాణలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆస్పత్రులను ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్తు బలోపేతం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ నిన్న హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేషెంట్లకు వారి నివాసాలకు సమీపంలోనే, వారి సొంత జిల్లాలోనే వైద్యం అందించాలన్న ది ప్రభుత్వ లక్ష్యం అని, ఇందుకు అనుగుణంగా సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయాల్సి ఉందన్నారు. ఐపీహెచ్ఎస క అనుగుణంగా అన్ని ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, పరికరాలు, డయాగ్నస్టిక్స్, ఔషదాలు ఉండాలని, ఇందుకు ప్రణాళికలను రూపొందించాలని మంత్రి సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది: డీజీపీ శివధర్ రెడ్డి

రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కరీంనగర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల వల్ల గత పేదేళ్లలో రాష్ట్రంలోనే సుమారు లక్షా 74 వేలమంది ప్రాణాలు కోల్పోయారని డీజీపీ తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గత మూడు నెలల్లోనే రోడ్డు ప్రమాద మరణాలు 330 వరకు తగ్గాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు.



## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లో 'అరైవ్ - అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమం




చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్‌లో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని మల్కాజ్గిరి రోడ్ సేఫ్టీ వింగ్ సిఐబి మాన్ సింగ్ అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈసీఐఎల్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాన్ సింగ్ మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఈ విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గుర్తు చేయాలని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్ట పోతున్నాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, గుడ్ సమారిటానికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్, ఎస్సై సాయన్న, పోలీస్ సిబ్బంది మల్లేష్, శ్రీనివాస్, సంపత్, రమేష్, తిరుపతి, శ్రీధర్ పటేల్ పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లావ్యాప్తంగా తరచూ ప్రమాదాలు జరిగే 30 ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్లు' గుర్తింపు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్లో అంటే ప్రమాదం జరిగిన ఒక గంటలో సహాయం చేసి ఆసుపత్రిలో చేర్పించిన వారికి 25 వేల రూపాయల నగదు బహుమానం ఇవ్వబడుతుందని, అలాగే ప్రధానమంత్రి రాహత్ పథకం కింద లక్ష 50 వేల రూపాయల వరకు నగదు రహిత వైద్య సదుపాయాలు అందించబడతాయని ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జె. శ్రీనివాసరావు చెప్పారు. ఈరోజు ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, ఇతర వాహనాల డ్రైవర్లకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పోలీసు, రవాణాశాఖలు సంయుక్తంగా బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, బ్లాక్

స్పాట్లకు సమీపంలో ఉన్న నివాసాలు, కమర్షియల్, టీ కొట్టు దుకాణాలు వారికి రహదారుల వెంట ప్రాణాలు కాపాడే వీరులుగా గుర్తింపునిస్తోంది. పోలీసు, రవాణాశాఖ లెక్కల మేరకు ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఆ బ్లాక్ స్పాట్లకు సమీపంలో ఉన్న యువతీ, యువకులు, వ్యాపారులు, సాదారణ ప్రజలకు కూడా రహవీర్ లుగా గుర్తింపు ఇస్తున్నారు. వారికి జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స, సీపీఆర్ చేసే విధానంతో పాటు క్షతగాత్రులకు గాయాల నుంచి రక్తం కంట్రోల్ చేసే విధానంపై ఈ రోజు శిక్షణ ఇచ్చారు. గోల్డెన్ అవర్లో గాయాలైన వారిని ఆస్పత్రులకు తరలించే విధానంపై శిక్షణ అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగిన చోటుకు రక్షించేందుకు వెళ్లే రహవీర్లకు కేసులు ఎదుర్కో వాల్సిన భయం లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాహనాచోదకులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్టీసీలో ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మానం చేశారు. Dope sheet 01. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలన, ప్రభుత్వ పథకాలపై అవగాహన... 02. మెగా వైద్య శిబిరం, సిపిఆర్ చేయడం 03. డాక్టర్ పుల్లారావు సివిల్ సర్జన్, ఆప్తమాలజిస్ట్ 04. జె. శ్రీనివాసరావు జిల్లా రవాణా శాఖ అధికారి.

## ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ

మంచిర్యాల జిల్లా శ్రీనివాస్ రిపోర్టర్ ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రారంభించిన--డాక్టర్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మంచిర్యాల జిల్లాలో ఈరోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ నాయక్ డాక్టర్ ప్రసాద్. జిల్లాలోని సిక్కిం కలిసిమియా సంబంధించిన వ్యాధిగ్రస్తులు మరియు వారికి అందిస్తున్న వైద్య సేవలను గురించి జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలు గర్భవతులకు పరీక్షలు చేయడము వ్యాధిగ్రస్తులను గుర్తించడం వారికి మందులతో పాటు అవగాహన కార్యక్రమాలు చేయడము జరుగుతుందని డాక్టర్ అనిత అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ హీమోఫీలియా అనే బ్లీడింగ్ డిసర్డర్ గురించి ప్రజల్లో అవగాహన అవేర్నెస్ పెంచడ జరుగుతుందని. ఇది ఒక జనటిక్ డిసర్డర్ , తల్లిదండ్రుల నుండి పిల్లలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిలో శరీరంలో అవసరమైన క్లాట్టింగ్ ఫ్యాక్టర్స్ ఫ్యాక్టర్ VIII / ఫ్యాక్టర్ IXతక్కువగా ఉండటం వల్ల రక్తం సరిగ్గా గడ్డకట్టదు. ఫలితంగా చిన్న గాయం అయినా ఎక్కువసేపు బ్లీడింగ్ కొనసాగుతుంది, హీమోఫీలియా వ్యక్తిగత ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. చిన్న పిల్లలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది, చిన్న గాయాలు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా జాయింట్స్ (మోకాళ్లు, మడమలు) లో బ్లీడింగ్ జరిగితే, అది జాయింట్ డామేజ్ కి దారితీస్తుందని తరచూ బ్లీడింగ్ ఎపిసోడ్స్ రావడం వల్ల పిల్లల డైలీ ఆక్టివిటీస్ , ఎడ్యుకేషన్ , మరియు కాంఫిడెన్స్ పై ప్రభావం పడుతుందని . సరైన ట్రీట్మెంట్ లేకపోతే, ఇది పెర్మనెంట్ డిసబిలిటీ కి కూడా కారణమవుతుంది ప్రజలందరూ కచ్చితంగా టెస్ట్ చేపించుకొని ట్రీట్మెంట్ తీసుకోవాలని అన్నారు.



## ‘జలియన్ వాలాబాగ్’ మారణకాండకు 107 సంవత్సరాలు




దేశ చరిత్రలో అత్యంత బాధాకర ఘటన అయిన ‘జలియన్ వాలాబాగ్’ మారణకాండ జరిగి నేటికి 107 సంవత్సరాలు పూర్తయ్యాయి. బ్రిటీష్ వారి దాష్టికానికి అనేక మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. 1919 ఏప్రిల్ 13న పంజాబ్ లోని అమృత్ సర్ పట్టణంలో జలియన్ వాలా బాగ్ అనే తోటలో వైశాఖి పండుగ జరుపుకోవడానికి వేలాది మంది సిక్కులు సమావేశమయ్యారు. వారిపై... ఆంగ్లేయులు ఒక్క సారిగా కాల్పులు జరిపారు. ఈ అనూహ్య ఘటనతో జలియన్ వాలాబాగ్ లో సమావేశమైన ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఏకధాటిగా పది నిమిషాలపాటు విచక్షణారహితంగా బ్రిటిష్ సైన్యం కాల్పులు కొనసాగించింది. బయటకు వెళ్లేందుకు దారి లేకుండా అన్ని ద్వారాలు మూసిఉండటంతో సుమారు వెయ్యి మందికి పైగా మరణించారు. ఈ దురాగాతాన్ని భారత స్వాతంత్ర్య చరిత్రలో అతి పెద్ద దుర్ఘటనగా ప్రస్తావిస్తారు.


## భారత్ గౌరవ్ పేరుతో ప్రత్యేక టూరిస్టు రైళ్ళు

ప్రజలకు ఆధ్యాత్మిక, పర్యాటక అనుభూతిని అందించటం కోసం భారత్ గౌరవ్ పేరుతో రైల్వే శాఖ ప్రత్యేక టూరిస్టు రైళ్లను నడుపుతోందని IRCTC జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ తెలిపారు. గుంటూరులో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడారు. ఈ నెల 27వ తేదీన విశాఖపట్నం నుంచి ప్రత్యేక టూర్ ప్యాకేజిని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.




## క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా రెండు వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభిస్తారు. గన్నవరంలోని మేధా టవర్స్ తో పాటు రాజధాని అమరావతిలోని ఒక ప్రైవేటు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 1ఎస్, 1 క్యూ పేరిట ఏర్పాటు అవుతున్న రెండు వేర్వేరు క్వాంటం సాంకేతికత నిర్ధారణ, ధృవీకరణ సదుపాయాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ అధ్యాపకులు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, అంకుర సంస్థల ప్రతినిధులు, నిపుణులు హాజరు కానున్నారు. అలాగే వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి దృశ్య మాధ్యమం విధానంలో దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.



## స్వీయ గణన విధానంపై ప్రజలకు అవగాహన

జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై విశాఖపట్నం జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా se.census.gov.in పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.




## దేశవ్యాప్తంగా పెరిగిన ఆటో ఎల్పీజీ విక్రయాలు.. ఇంధన నిల్వలు పుష్కలమని కేంద్రం వెల్లడి



దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థల ఆటో ఎల్పీజీ విక్రయాలు భారీగా పెరిగాయి. ఫిబ్రవరిలో రోజుకు 177 టన్నులుగా ఉన్న అమ్మకాలు ఏప్రిల్ నాటికి 296 టన్నులకు చేరుకున్నాయి. ప్రైవేట్ సంస్థల నుండి మార్కెట్ వాటా ప్రభుత్వ రంగ సంస్థలకు మారడం వల్ల సుమారు 67 శాతం వృద్ధి నమోదైంది. ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ విక్రయాలు పెరిగాయి. 5 కేజీల ఎల్పీజీ సిలిండర్లపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 6,100 శిబిరాలు నిర్వహించారు. దీని ఫలితంగా మార్చి 23 నుండి ఇప్పటివరకు సుమారు 16.5 లక్షల సిలిండర్లు అమ్ముడయ్యాయి. మరోవైపు పీఎన్జీ నెట్వర్క్ను విస్తరిస్తోంది. ఇప్పటివరకు 4.68 లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చారు. సుమారు 37,000 మంది ఎల్పీజీ వినియోగదారులు పీఎన్జీకి మారారు. దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరా స్థిరంగా ఉందని కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. రిఫైనరీ కార్యాలయాలు పూర్తిస్థాయిలో నడుస్తున్నాయని, ముడి చమురు నిల్వలు తగినంతగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తి కూడా పెరిగినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటివరకు 2,900 తనిఖీలు నిర్వహించి 255 మంది డిస్ట్రిబ్యూటర్లపై జరిమానా విధించడంతో పాటు 65 మందిని సస్పెండ్ చేసినట్లు వివరించారు. ఇంధన సరఫరాకు ఎటువంటి డోకా లేదని, ప్రజలు పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.

## కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి



ప్రముఖ సంఘ సంస్కర్త, ఆధునిక సాహిత్య యుగ వైతాళికులు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి ఈరోజు. 1848వ సంవత్సరం ఏప్రిల్ 16వ తేదీన రాజమహేంద్రవరంలో వీరేశలింగం జన్మించారు. ఆయన రాసిన ఆంధ్ర కవుల చరిత్ర, స్వీయ చరిత్ర బహుళ ప్రచారం పొందాయి. 1881 సంవత్సరంలో మొదటి వితంతు వివాహం జరిపించారు. 1919 సంవత్సరం మే 27వ తేదీన అప్పటి మద్రాసులో ఆయన కన్నుమూశారు. తెలుగు నాటకరంగ పితామహులు, తొలి నాటకకర్త, ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్వహిస్తోంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు  పార్లమెంట్లో అన్ని పార్టీలు మద్దతివ్వాలి

**రాజకీయాలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు  పార్లమెంట్లో అన్ని పార్టీలు మద్దతివ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ అన్నారు.హైదరాబాద్ లో మంత్రి ఆదివారం మాట్లాడుతూ, మహిళలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని, ఈ  బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని చెప్పారు. పునర్విభజనతో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయన్నారు. అలాగే తెలంగాణ శాసన సభ స్థానాలు పెరుగుతాయని దీని ద్వారా మరింత మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయని  బండి సంజయ్ తెలిపారు.**

## డెహ్రాడూన్ లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశ మౌలిక సదుపాయాల కల్పనలో మైలురాయిగా నిలిచే ఈ ప్రాజెక్టును సుమారు 12 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించారు. 213 కిలోమీటర్ల పొడవైన ఈ ఆరు వరుసల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్ అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయం విప్లవాత్మకంగా తగ్గనుంది. ప్రస్తుతం ఢిల్లీ నుండి డెహ్రాడూన్ చేరుకోవడానికి ఆరు గంటలకు పైగా సమయం పడుతుండగా, ఈ కొత్త కారిడార్ ద్వారా కేవలం రెండున్నర గంటల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల గుండా సాగే ఈ రహదారి రవాణా రంగానికి కొత్త ఊపునివ్వడమే కాకుండా, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి భారీగా దోహదపడనుంది. ఈ ప్రాంతంలో వాణిజ్యం, వ్యాపారం, పారిశ్రామిక వృద్ధిని పెంచే ఇలాంటి ప్రాజెక్టులను అభివృద్ధికి కొత్త ద్వారాలు అని ప్రధానమంత్రి అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడం, సామాజిక న్యాయాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లుపై మట్లారు. నారీ శక్తి వందన అధినియమ్ను ప్రతిపాదించిన సవరణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కోరారు. నారీ శక్తి వందన అధినియమ్, డీలిమిటేషన్ బిల్లుపై చర్చించడానికి ఈ నెల 16 నుండి మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళా రిజర్వేషన్కు సంబంధించి కొనసాగుతున్న ప్రయత్నాలలో తల్లులు, సోదరీమణులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తమిళనాడులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా


తమిళనాడులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆపార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా విడుదల చేశారు. ప్రతి కుటుంబంలో మహిళా పెద్దకు నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం, ఏడాదికి మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు, మహిళలకు ఇ-స్కూటర్ల కొనుగోలుపై రూ.25 వేల రాయితీ, జల్లికట్టు ఎద్దులను పెంచేవారికి నెలకు రూ.2 వేల సాయం, మహిళలు గృహోపకరణాలు కొనుక్కోవడం, లేదా మార్చుకోవడానికి రూ.8వేల విలువైన కూపన్ ల పంపిణీ లాంటి హామీలను మేనిఫెస్టోలో పేర్కొన్నారు. తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే మహిళకు 3శాతం స్టాంప్ డ్యూటీ రాయితీ, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రధాన దేవాలయాల్లో స్థానిక నివాసితుల కోసం ప్రతిరోజూ రెండు గంటల దర్శన సమయాల కేటాయింపు వంటి హామీలను ప్రకటించారు. ఈ సందర్భంగా జే పీ నడ్డా మాట్లాడుతూ ... తమిళనాడు ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావలసి ఉందన్నారు.

## బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా




బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. ఇవాళ రాజ్భవన్కు వెళ్ళిన నితీష్ కుమార్.. గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్ను కలిసి తన రాజీనామా పత్రాన్ని అధికారికంగా సమర్పించారు. నితీష్ రాజీనామాను ఆమోదించిన గవర్నర్.. కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు ఆయన్నే ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆదేశించారు. రాజీనామా అనంతరం నితీష్ కుమార్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. బీహార్ రాష్ట్ర వ్యవహారాలను ఇకపై కొత్త ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారం, మార్గదర్శకత్వం ఉంటుందని నితీష్ కుమార్ భరోసా ఇచ్చారు.

## భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్పెషల్ స్టోరీ




చరిత్రలో కొందరు వ్యక్తులు పుడతారు.. కాల గర్భంలో కలిసిపోతారు. కానీ మరికొందరు కాలానికే దిశానిర్దేశం చేస్తారు. యుగ పురుషులుగా నిలిచిపోతారు. అలాంటి ఒక మహోన్నత శిఖరం.. అంటరానితనం అనే చీకటిలో మగ్గుతున్న కోట్లాది మంది జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన మహా మేధావి డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్. కుల వివక్షపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ ఆధునిక భారతదేశానికి మార్గదర్శనం చేస్తూనే ఉంది.  భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు.. చరిత్ర ఉన్నంత కాలం రాజ్యాంగ నిర్మాతగా మారుమోగే పేరు డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ జిల్లాలో ఉన్న మహు అనే గ్రామంలో జన్మించారు. రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతులకు 14వ సంతానంగా భీమ్రావ్ జన్మించారు. ఆధునిక మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబావడే వీరి స్వగ్రామం. వీరి వంశీకులు మహర్ కులానికి చెందినవారు. బ్రిటీష్ సైన్యంలో పనిచేసిన నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో, తండ్రి రాంజీ పిల్లలను క్రమశిక్షణతో పెంచారు. అంబేద్కర్ బాల్యం సుఖంగా సాగలేదు. అడుగడుగునా అంటరానితనం అనే రాక్షసి ఆయన్ని వెంటాడింది. వేసవి సెలవుల్లో మామగారి ఊరైన గోరెగావ్ వెళ్తుండగా జరిగిన సంఘటన ఆయన మనసుపై చెరగని ముద్ర వేసింది. దారి మధ్యలో తాము మహర్ కులస్తులమని తెలియగానే బండివాడు పిల్లలను దించేయడం.. ఆకలి దప్పులతో అలమటిస్తున్నా కనీసం కుళాయి నీరు కూడా తాకనివ్వకపోవడం.. భీమ్రావ్ లో ఆగ్రహాన్ని, ప్రశ్నించే తత్వాన్ని పెంచాయి. పాఠశాలలోనూ పర్షియన్ చదవాలని ఉన్నా, సంస్కృతం చదివే అర్హత లేదని అడ్డుకోవడం ఆయనను కుంగదీయలేదు సరే కదా.. పోరాడేలా చేసింది.  అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు.. ఆయన ప్రపంచం గర్వించదగ్గ విద్యాధికుడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన విద్యార్థి వేతనంతో బి.ఏ. పూర్తి చేసిన భీమ్రావ్, ఆ తర్వాత కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్

ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఎం.ఏ., పి.హెచ్.డి., డి.ఎస్.సి. వంటి అత్యున్నత డిగ్రీలను పొందారు. ఆయన రాసిన ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ వంటి గ్రంథాలు నేటికీ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచీలు. అయితే ఇంత చదువు చదివి స్వదేశానికి వచ్చిన అంబేద్కర్ కుల వివక్ష ఎదుర్కొన్నారు. బరోడా సంస్థానంలో మిలిటరీ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో ఆఫీసు నౌకర్లు సైతం ఆయన బల్లపై కాగితాలు విసిరి వేశారు. అంబేద్కర్ తన జాతి పడుతున్న బాధలను చూస్తూ ఊరుకోలేదు. 1927లో మహాద్ లో జరిగిన దళిత మహాసభ ఒక చరిత్ర. అంటరానివారికి ప్రవేశం లేని చౌదార్ చెరువు నీటిని వేలాది మందితో కలిసి స్వీకరించి, సమానత్వానికి నాంది పలికారు. మూక నాయక్, బహిష్కృత భారతి వంటి పత్రికల ద్వారా సామాజిక చైతన్యాన్ని రగిలించారు. తిలక్ గనుక అంటరానివాడుగా పుట్టి ఉంటే.. స్వరాజ్యం నా జన్మ హక్కు అనకుండా, అస్పృశ్యతా నివారణే నా జన్మ హక్కు అని ఉండేవారు అని ఆయన రాసిన వ్యాసం ఆనాటి కులతత్వవాదుల చెంప దెబ్బలా తగిలింది. స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రచించడం అంబేద్కర్ జీవితంలో అత్యంత కీలక ఘట్టం. రాజ్యాంగ రచనా కమిటీలోని ఏడుగురిలో చాలామంది అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల దూరమైనా.. మొత్తం భారాన్ని తన భుజాలపై వేసుకుని, అహోరాత్రులు శ్రమించి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించారు. అందుకే టి.టి. కృష్ణమాచారి అన్నట్లు.. ఈ రాజ్యాంగం అంబేద్కరుడి మేధో సంపత్తికి నిదర్శనం. నేను హిందువుగా పుట్టాను కానీ.. హిందువుగా మరణించను అని ప్రకటించిన అంబేద్కర్, 1956 అక్టోబరు 14న నాగ్ పూర్ లో లక్షలాది మంది అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, అది మానవత్వాన్ని బోధిస్తుందని ఆయన నమ్మారు. హింస లేని, కుల వివక్షలేని సమాజం కోసం ఆయన బుద్ధుని మార్గాన్ని ఎంచుకున్నారు. 1956 డిసెంబరు 6న ఈ మహామేధావి కన్నుమూశారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించింది. నేడు ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి వ్యవస్థపై అంబేద్కర్ ఆలోచనా విధానం ఉంది. ఆయన కేవలం దళితులకే కాదు.. బడుగు, బలహీన వర్గాల అందరి ఆశాజ్యోతి. విద్యావంతులు అవ్వండి.. సంఘటితం అవ్వండి.. పోరాడండి అనే ఆయన పిలుపు నిరంతరం మారుమోగుతూనే ఉంటుంది. ఆయన 135వ జయంతి సందర్భంగా, ఆ మహనీయుని ఆశయాలను మనసా వాచా కర్మణా పాటిద్దాం. సామాజిక సమానత్వం ఉన్న నవభారతాన్ని నిర్మిద్దాం.

## సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్: రామచందర్ రావు



*రాజ్యాంగాన్ని కాలరాసి ఇప్పుడు మొసలి కన్నీరు* *బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ రామచంద్ర రావు* *మల్కాజిగిరిలో పార్టీలకతీతంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు* *యాంకర్ పార్ట్ : కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని కాలరాసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ రామచంద్ర రావు అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వంలోనే అంబేద్కర్ కు సముచిత న్యాయం దక్కిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చదువుకున్న ప్రాంతాలను గుర్తించి గౌరవ స్థానం కల్పించారని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో మంగళవారం పార్టీలకతీతంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి రామచంద్ర రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.* * వాయిస్ ఓవర్ : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో గొప్ప నాయకుడిగా నిలిచారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ రామచంద్ర రావు అన్నారు. ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, సమానత్వం, న్యాయం, మానవ జాతి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు కొనియాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రామ చంద్ర రావుతో పాటు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వాసంశెట్టి శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, దళిత సంఘాల నేతలు, మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, క్యానం రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.*

## దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బాబాసాహెబ్ అంబేద్కర్ అద్భుత జ్ఞాన గని అని, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ ప్రత్యేక బ్రోచర్ను డిప్యూటీ సీఎం విడుదల చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ మ్యూజియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. లింగ వివక్షతో బాధపడుతున్న మహిళలకు విముక్తి కల్పించడంతో పాటు, ప్రసూతి సెలవులు, కార్మిక చట్టాల రూపకల్పనలో అంబేద్కర్ చూపిన దార్శనికత అద్భుతమని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. తమ ప్రభుత్వం బాబాసాహెబ్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగానే పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు.

## పశ్చిమ బెంగాల్ బొగ్గు కుంభకోణం కేసులో ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు వినేష్ చండేల్‌కు 10 రోజుల ఈడీ కస్టడీ

పశ్చిమ బెంగాల్ బొగ్గు కుంభకోణం కేసులో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐ-ప్యాక్' సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ వినేష్ చండేల్‌కు ఢిల్లీ ప్రత్యేక న్యాయస్థానం 10 రోజుల ఈడీ కస్టడీ విధించింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయనను నిన్న సాయంత్రం అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇవాళ కోర్టులో హాజరుపరిచింది. ఈ కుంభకోణానికి సంబంధించిన నగదు అక్రమ చలామణిపై లోతుగా విచారించాల్సి ఉన్నందున కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరడంతో న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ మైన్స్‌లో జరిగిన వందల కోట్ల రూపాయల బొగ్గు చోరీపై 2020లో సీబీఐ కేసు నమోదు చేయగా, దాని ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ ఏడాది జనవరిలో ఐప్యాక్ కార్యాలయాలు, మరో డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలోనూ సోదాలు జరిగాయి.

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు




ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం నుంచి తిరుపతికి నడిచే ప్రత్యేక రైలును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ లో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, తిరుపతి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఈ రైలు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని రైల్వే స్టేషన్లను విడతల వారీగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో వైభవంగా భూదానోద్యమ 75 ఏళ్ల వజ్రోత్సవ వేడుకలు

నాడు గాజుల పూసలపల్లి నేడు భూదాన్ పోచంపల్లి...దేశంలో మొట్టమొదటి భూదానం జరిగిన గ్రామం ,భూదాన యజ్ఞానికి శ్రీకారం చుట్టిన ప్రదేశం ..యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పై దూరదర్శన్ అందిస్తున్న ప్రత్యేక కథనం.. భూదానోద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భూదాన్ పోచంపల్లి లో వజ్రోత్సవాలు..మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడైన ఆచార్య వినోబా భావే 1951 లో పోచంపల్లికి వచ్చిన సందర్భంలో తెలంగాణలో జరుగుతున్న సాయుధ పోరాటానికి కారణం సెంటు భూమిలేని నిరుపేదలు ఆకలికి అలమటిస్తున్నారని సాయిధ పోరాటం వైపు మల్లుతున్నారని గ్రహించి దళితులకు దానం ద్వారా వచ్చిన భూమిని పంచాలనుకున్నాడు అక్కడే ఉన్న భూస్వామి వేదిరే రామచంద్రారెడ్డి నీ అడిగిందే తడువుగా 100 ఎకరాల తన భూమిని దానపత్రంగా రాసి ఇచ్చేశారు. అదే మొదటిసారి మొట్టమొదటి భూదానం ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఈ భూదానం ఒక ఉద్యమంగా మారింది అందుకే ఈ ప్రాంతానికి భూదాన్ పోచంపల్లి గా పేరు వచ్చింది.. భూదాన్ సంస్కరణలకు 75 సంవత్సరాలు పూర్తయి వజ్రోత్సవాలను నిర్వహించుకుంటున్నారు. ఆచార్య వినోబా భావే, వేదిరే చంద్రారెడ్డి లు సమావేశమైన స్థలంలో వినోబాభావే మందిరం ఆవరణలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద సమావేశం నిర్వహించారు. గత

రెండు రోజుల క్రితమే రంగారెడ్డి జిల్లా నుండి ప్రారంభమైన పాదయాత్ర నేడు పోచంపల్లికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రమేష్ స్థానిక నాయకులు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనాటి భూతాను ఉద్యమానికి దారి తీసిన పరిస్థితులను భూతాన్ని ఉద్యమ దాత యొక్క స్ఫూర్తిని పలువురు కొనియాడారు. భూమిలేని నిరుపేదలు పడుతున్న బాధలను చూసి చెల్లించిన వినోబా భావే ఆనాడు జరుగుతున్న ఘర్షణలకు మూలం భూమిలేని నిరుపేదల ఆకలి వ్యవస్థనే అని గుర్తించి అక్కడే ఉన్న వ్యతిరే రామచంద్రారెడ్డి భూస్వామిని భూదానం కోరగా వెంటనే స్పందించిన విధిని రామచంద్ర రెడ్డి 100 ఎకరాల తన భూమిని దాన పత్రంగా రాసి ఇవ్వడం జరిగింది. అదే స్ఫూర్తితో వినోబాభావే భారత దేశంలో సుమారు 44 లక్షల ఎకరాల భూములు సేకరించి నిరుపేదలకు పంచడం జరిగింది. ఇది ఆనాడు అందరికీ స్ఫూర్తిని నింపిందని చెప్పుకోవచ్చు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ భూధన ఉద్యమం పోచంపల్లి నుండి మొదలు కావడం ప్రథమ భూదాతగా వ్యతిరే రామచంద్రారెడ్డి నిలవడం ఈ ప్రాంతానికి భూదాన పోచంపల్లిగా నామకరణం రావడం విశేషంగా చెప్పుకోవచ్చు



## పీఎం గ్రామ్ సడక్ యోజన-III పొడిగింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేసేందుకు 'ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన-III' (PMGSY-III) పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ పథకాన్ని మార్చి 2028 వరకు అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా గ్రామీణ నివాస ప్రాంతాలను వ్యవసాయ మార్కెట్లు, ఉన్నత పాఠశాలలు, ఆసుపత్రులతో అనుసంధానించే ప్రధాన రహదారుల అభివృద్ధి చేపడతారు. మైదాన ప్రాంతాల్లోని రోడ్లు, వంతెనలు, కొండ ప్రాంతాల్లోని రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి గడువును మార్చి 2028 వరకు పొడిగించారు. కొండ ప్రాంతాల్లోని వంతెనల నిర్మాణానికి మాత్రం మార్చి 2029 వరకు సమయం ఇచ్చారు. ఈ పథకం కోసం వ్యయాన్ని గతంలో ఉన్న రూ.80,250 కోట్ల నుండి రూ.83,977 కోట్లకు పెంచారు. మార్చి 31, 2025 లోపు మంజూరై, ఇప్పటివరకు టెండర్లు పూర్తికాని పనులను వెంటనే చేపట్టేందుకు అనుమతినిచ్చారు. అలాగే, ఇప్పటికే మంజూరైన రోడ్ల మార్గాల్లో పెండింగ్లో ఉన్న 161 భారీ వంతెనల నిర్మాణానికి రూ.961 కోట్లతో అనుమతులు మంజూరు చేశారు. ఈ గడువు పొడిగింపు వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం లభించనుంది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించే సమయం, ఖర్చు తగ్గుతాయి. ఫలితంగా రైతుల ఆదాయం మెరుగుపడుతుంది. మారుమూల ప్రాంతాల ప్రజలకు విద్యా, వైద్య సేవలు

త్వరితగతిన అందుబాటులోకి వస్తాయి. ఈ నిర్మాణ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో ఈ నిర్ణయం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం




భారతీయ రైల్వే నెట్వర్క్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (CCEA) రెండు భారీ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సుమారు రూ.24,815 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 15 జిల్లాల్లో 601 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిని 2030-31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆమోదం పొందిన ప్రధాన ప్రాజెక్టులు రాజమండ్రి (నిడదవోలు) - విశాఖపట్నం (దువ్వాడ) 3వ, 4వ లైన్ (198 కి.మీ): హౌరా - చెన్నై కారిడార్లో అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో సామర్థ్యం పెరగనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మిస్తారు. 2.67 కిలోమీటర్ల వయాడక్ట్, 3 బైపాస్ లైన్లు నిర్మిస్తారు. ఇది విశాఖపట్నం, గంగవరం, కాకినాడ వంటి కీలక ఓడరేవులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. ఘజియాబాద్ - సీతాపూర్ 3వ, 4వ లైన్ (403 కి.మీ): ఢిల్లీ - గువహటి కారిడార్లో కీలకమైన ఈ మార్గంలో ప్రస్తుతం రద్దీ 168 శాతానికి పైగా ఉంది. ఈ విస్తరణ ద్వారా ఘజియాబాద్, మొరాదాబాద్, బరేలీ వంటి పారిశ్రామిక కేంద్రాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రద్దీగా ఉండే స్టేషన్లను దాటవేస్తూ ఆరు కొత్త స్టేషన్లను ప్రతిపాదించారు. ప్రయోజనాలు: ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా అధిక రద్దీ ఉన్న కారిడార్లలో ట్రాఫిక్ తగ్గి, రైళ్ల రాకపోకలు మరింత వేగంగా, సమయానుకూలంగా సాగుతాయి. బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాలు, ఉక్కు వంటి వస్తువుల రవాణా సులభతరం అవుతుంది. రోడ్డు రవాణాతో పోలిస్తే లాజిస్టిక్స్ ఖర్చులు ఏడాదికి రూ.4,028 కోట్లు తగ్గుతాయి. నైమిశారణ్యం, ద్రాక్షారామం, దూధేశ్వరనాథ్ దేవాలయం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే భక్తులు, పర్యాటకులకు ప్రయాణం సులభతరం అవుతుంది. ఈ ప్రాజెక్టుల వల్ల కార్బన్ ఉద్గారాలు సుమారు 180 కోట్ల కిలోల మేర తగ్గుతాయని అంచనా. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్లో భాగంగా చేపడుతున్న ఈ నిర్మాణాలు భారీగా ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## ప్రకృ తి వ్యవసాయదారుల సమ్మేళనం, ప్రదర్శన

రైతులు రసాయన ఆధారిత వ్యవసాయానికి దూరమై, సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రకృ తి వ్యవసాయదారుల సమ్మేళనం, ప్రదర్శన నిన్న నిర్వహించారు.

## రేపు రైతు భరోసా నిధుల విడుదల

తెలంగాణలో రెండవ విడత 'రైతు భరోసా' నిధుల విడుదల రేపు నిర్వహించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, నస్తూర్ పల్లి గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరై, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండో విడత "రైతు భరోసా" నిధులను విడుదల చేయనున్నారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. 45.11 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 5,663 కోట్లు నిధులను జమ చేయనున్నారని వెల్లడించారు. అదేవిధంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా దృశ్య మాధ్యమ సమావేశంలో రైతులతో మాట్లాడతారని అధికారులు తెలిపారు.

## విద్యా, వైద్య రంగాలకే ప్రాధాన్యత

ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకే ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా చౌటకూర్, అందోలు మండలాల్లో పలు పనులకు ఆయన నిన్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అందోలు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్గా మార్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. సుల్తాన్పూర్ వద్ద 168 ఎకరాల్లో 350 కోట్ల రూపాయలతో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటు చేయనన్నట్లు తెలిపారు.

## అడ్వెంచర్ స్పోర్ట్స్ , ప్యారా గ్లైడింగ్ పరిశీలన

జిల్లాలోని సముద్ర తీరా ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీరంలో నూతనంగా ప్రారంభించనున్న అడ్వెంచర్ స్పోర్ట్స్ , ప్యారా గ్లైడింగ్ ను ఆయన నిన్న చీరాల శాసనసభ్యులు MM కొండయ్యతో కలిసి పరిశీలించారు .

## ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి

ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని వైకుంఠపురంలో నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీకి ఇవ్వాలనే ప్రతిపాదనపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాజధాని అంటే కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదని, ఎకనామిక్ సిటీగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

## రామగుండం-మణుగూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు




రామగుండం మణుగూరు రైల్వే లైన్ కు భారీగా నిధుల కేటాయింపు ప్రారంభం కానున్న నిర్మాణ పనులు సరుకు రవాణా, ఆధ్యాత్మిక రవాణా సౌకర్యాలుగా ఉండనున్న మార్గం బడ్జెట్ లో 2911.84 కోట్ల నిధుల కేటాయింపు యాంకర్. గత రెండు దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన రామగుండం మణుగూరు రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. సింగరేణి బొగ్గు గనులు, ఎన్ టి పి సి విద్యుత్ కేంద్రం తో పాటు చిన్న తరహా పరిశ్రమలకు రైలు మార్గం అందుబాటులోకి రానుంది. సింగరేణి విస్తరించి ఉన్న పెద్దపల్లి, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ నిర్మించాలని గత కొంతకాలంగా డిమాండ్ ఉంది. అయితే ప్రతి బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించడంతో పనులు

నత్తనడకగా సాగాయి. తాజాగా 2026-27 కేంద్ర బడ్జెట్లో ఈ మార్గానికి 2911.84 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో పనుల వేగం పుంజుకోనుంది. రామగుండం నుండి మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, పినపాక, మణుగూరు మీదుగా 207 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ నిర్మించనున్నారు. త్వరలోనే ఈ పనులకు శంకుస్థాపన జరగనుంది. ఈ మార్గం ఏర్పాటు ద్వారా బొగ్గు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు 90 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. మరోవైపు ఈ మార్గం ఒడిస్సా లోని కిరండోల్ రైల్వే లైనుకు అనుసంధానం కానుంది. తద్వారా చత్తీస్ ఘడ్ మారుమూల ప్రాంతాలైన సుక్మా, దంతేవాడ, బీజాపూర్ ప్రాంతాలకు మొదటి రైలు మార్గం ఏర్పాటు కానుంది. మరోవైపు అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరకు రైలు మార్గం అందుబాటులోకి రానుంది. సరుకు రవాణా తోపాటు పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ రైల్ మార్గం పూర్తయితే తూర్పు, పశ్చిమ రాష్ట్రాలకు ప్రత్యామ్నాయ రైలు మార్గంగా అందుబాటులోకి రానుంది. కోల్ కారిడార్ మార్గంగా ఏర్పాటు కానున్న రామగుండం మణుగూరు రైల్వే లైన్ ఏర్పాటుకై కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. రైల్వే లైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్లో 2027 జనగణన ప్రక్రియ

ఆంధ్రప్రదేశ్లో 2027 జనగణన ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో ఇళ్ళ జాబితా, గృహాల గణన చేపట్టనున్నారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించటంతో పాటు స్వీయ-గణన సదుపాయం కల్పించడం కల్పించారు. మొదటి దశలో భాగంగా స్వీయ-గణన సదుపాయం ఈ రోజు నుండి ఈ నెల 30 వ తేది వరకు 15 రోజులపాటు అందుబాటులో ఉంటుంది. అనంతరం ఇళ్ళ జాబితా, గృహ గణన మే 1 నుండి 30 వ తేది వరకు వరకు 30 రోజులపాటు నిర్వహించనున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జనగణన కార్యకలాపాల సంచాలకులు జె.నివాస్ బుధవారం మాట్లాడుతూ.. గణాంకాల సేకరణకు వచ్చే అధికారులకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించి, ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని కోరారు.

## ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది: మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుతం సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై గత ప్రభుత్వం హడావిడిగా నిర్ణయం తీసుకుందని విమర్శించిన మంత్రి.. ప్రస్తుతం ఈ అంశంపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని మంత్రి వివరించారు. డీఏ పెంపు అమలు చేశామని, పీఆర్సీ అంశం కూడా పరిశీలనలో ఉందని చెబుతూ.. చర్చలకు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, సమ్మె ఆలోచన విడనాడి విధులకు సహకరించాలని మంత్రి కార్మికులను కోరారు.

# కాశీమజిలీ కథలు

డా. మాదిరాజు బ్రహ్మానంద రావు



కాశీమజిలీ కథలు-ఆరవ-భాగం

వరప్రసాదుల కథ లోని వసంతుని కథ


లాటదేశ మహారాజు కానీనునకు దేవతావస్త్రాల పేరుతో బుద్ధి చెప్పిన తరువాత వ-ర-ప్ర-సా-దులైదుగురు తమ దేశపర్యాటనను కొనసాగించారు. వారక్కడనుండి మూడురోజులు ప్రయాణం చేసి మూడవనాడు ఒక సరోవరం దగ్గరకు చేరుకున్నారు. ఆ సరోవరం ఒడ్డునే ఒక పెద్ద మఱ్ఱిచెట్టు వారికి కనిపించింది. దానికున్న నాలుగు కొమ్మలు నాలుగువైపుల విస్తరించియున్నాయి. ఆ కొమ్మల చివరలు వారికి కనిపించటం లేదు. ఆ కొమ్మల చివరలు చూచివద్దామని వారు నిర్ణయించుకొన్నారు. సాంబుని గుఱ్ఱాలకు రక్షణగా చెట్టు మొదట ఉంచి-ఆరునెలల లోగా తిరిగి ఇక్కడే కలుసుకుందామని ఒప్పందం చేసుకొని వసంతుడు-రాముడు- ప్రవరుడు-దండుడు చెరో దిక్కు విస్తరించియున్న కొమ్మలనెక్కి వెళ్ళిపోయారు. అట్లా నాలుగు దిక్కులకు వెళ్లిన ఆ నలువురి అనుభవాలేమిటో తెలుసుకుందాం.

వసంతుని కథ

రా జ కు మా రు డై న వసంతుడు తూర్పుదిక్కునకు విస్తరించిన కొమ్మనెక్కి వరుసగా నాలుగురోజుల పాటు నిర్విరామంగా నడుచుకుంటూ ప్రయాణం చేసాడు.తరువాతనడవటానికి వీలుపడక పాక్కుంటూ ఎనిమిది రోజులు వెళ్లగా ఆ కొమ్మ చివరకు చేరుకున్నాడు. కొమ్మ క్రింద ఒక పట్టణముంది. వసంతుడు కొమ్మదిగి ఆ పట్టణం లోనికి ప్రవేశించాడు. ఆ పట్టణం ఏ వీథి ఏదో తెలియటం తెలియటం లేదు. తిరిగిన వీథిలోనే తిరుగుతున్నాడు. ఒక మనిషి గాని -జంతువుగాని పిట్ట గాని చివరకో ప్రాణి కూడా అక్కడ కనిపించటం లేదు. ఇది కానీనుని పట్టణంకంటే విచిత్రంగా ఉందనుకొని అతడొక క్రొత్త వీథిలోనికి ప్రవేశించగా అతనికక్కడ ఒక కోట కనిపించింది. వసంతుడు దాని లోనికి ప్రవేశింపగా అతనికి ఒక అంతఃపురం-అందొక హంసతూలికా తల్పం- దానిపై నిద్రిస్తున్న ఒక అందాల కన్నె కనిపించింది. ఆమెను పరిశీలనగా చూస్తుండగనే ఆమె నిద్రమేల్కొంది. ఇంతకుముందెప్పుడు పురుషుని చూడని ఆమె వసంతుని చూచి ఆశ్చర్యపోయి అతనితో 'ఈ రాక్షసభవనానికి ఎట్లా వచ్చా'వని అడిగి ఆతని

వివరాలు తెలుసుకొంది. అతనిని తన ఆతిథ్యం స్వీకరింపుమని కోరి తన వృత్తాంతాన్ని ఈవిధంగా చెప్పింది. "రాజకుమారా! నాపేరు కళావతి. ఈ నగరాన్ని ఒక బ్రహ్మరాక్షసి పరిపాలిస్తున్నది. అది ఎక్కడెక్కడినుండో సొమ్ములు వారం రోజులలో ఆరురోజుల పాటు తిరిగి దోచుకొని ఒక రోజు వచ్చి ఈ కోటలో వాటిని దాస్తుంటుంది. ఒకరోజు అవంతీ నగరానికి వచ్చి నా తల్లిదండ్రులను చంపి రెండేళ్లపిల్లను నన్ను ఎత్తుకొని వచ్చి పెంచసాగింది. దాన్ని నేను తల్లిగానే భావిస్తూ వస్తున్నాను. ఆరాక్షసి నిన్ననే ఇక్కడకు వచ్చి వెళ్లింది. ఇంకా వారంరోజులదాకా ఇక్కడకు రాద" ని అంది. వారిద్దరు ఆకర్షితులై గాంధర్వ విధిచే ఒక్కటయ్యారు.

ఒకరోజు కళావతి వసంతునితో "ఈరోజు రాక్షసి ఇక్కడకు వస్తుంది. నిన్ను చూస్తే చంపకుండా వదలదు. అందుకని నిన్నొక బల్లిగా మార్చి గోడకంటిస్తాను.




అది వెళ్లగానే నిన్ను పూర్వం లాగానే మనిషిగా మారుస్తా"నంది. రాక్షసినుండి నేర్చుకొన్న మాయా విద్యద్వారానే తన భర్తను బల్లిలాగా మార్చి రాక్షసిని ఏమార్చింది. ఇట్లా కొంతకాలంజరిగాక వసంతుడు ఆమెను రాక్షసి చెరనుండి తప్పించుకొని తమ దేశానికి వెళ్లటానికి ఆమెనొప్పించాడు. అందుకు రాక్షసిని హతమార్చటానికి దాని ప్రాణరహస్యాన్ని కనుక్కోమన్నాడు. దానికామె సరేనంది.

ఒకరోజు కళావతి ప్రేమగా రాక్షసి వద్దకు చేరి ఆమె ప్రాణ రహస్యాన్ని చెప్పమంది. ఆ రాక్షసి కూతురని నమ్మి తన ప్రాణాలరహస్యాన్నిట్లా చెప్పింది. " ఈ కోటకు ఉత్తరాన ఒక చెరువుంది. ఆ చెరువులో స్నానం చెసి మూడుసార్లు ప్రదక్షిణం చేసి పడమరవైపు చూస్తే ఒక అరటితోట కనిపిస్తుంది. ఆ తోట మధ్యలో పరిశీలించి చూస్తే వింత ఆకులతో ఒక చెట్టు కనిపిస్తుంది. దానికున్న పండ్లనన్నీ ఖండిస్తే తాళం వేయబడ్డ ఒక ఇనుపపెట్టె కనిపిస్తుంది. దాని తాళం చెవి నీవు పడుకున్న పరుపు క్రిందే ఉంది. దానితో పెట్టె తెరిస్తే రత్నాలగోడలతో విలసిల్లే పాతాళగృహం –అందులో మణులుపొదిగిన స్తంభ మండపం- అక్కడ బంగారు వన్నె పంజరంలో ఐదురంగుల రామచిలుక ఉంటుంది. ఆ చిలుకలో నాప్రాణం ఉంది "

కళావతి వసంతునకు రాక్షసిప్రాణరహస్యాన్ని చెప్పింది. రాక్షసి చెప్పినట్లుగానే చేసి వసంతుడు రాక్షసి ప్రాణాలు తీసాడు.

(42 వ పేజీ చూడండి)

# శ్రీ శుక మహర్షి



పాలకుర్తి రామమూర్తి

మహాభారతం శాంతిపర్వం ఆరవ ఆశ్వాసంలో ధర్మరాజు శ్రీ శుకుని జన్మవృత్తాంతాన్ని భీష్ముని అడగడం, భీష్ముడు చెప్పడం కనిపిస్తుంది. శుకునికి తండ్రి వేదవ్యాసుడు, తల్లిగా ఘృతాచిని చెప్పుకోవాలి. వేదవ్యాసుడు ఒకసారి శివుని గూర్చి తపస్సు చేసిన సమయంలో శివుడు ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకొమ్మని అడుగుతాడు. దానికి పంచభూతాలతో సమానమైన "సత్వం" గలిగిన కుమారుడు కావాలని అడుగుతాడు, వ్యాసుడు. తథాస్తు అంటూ వెళ్ళిపోయాడు శంకరుడు. శంకరుని వరం ఫలితంగా జన్మించిన వాడు శ్రీశుకులు. శుకుడిని వేదములు వేదాంగాలు లాంటి సాంప్రదాయిక విద్యలు నేర్చుకునేందుకు బృహస్పతి వద్దకు పంపిస్తాడు. తండ్రి వేదవ్యాసులవారు సృష్టికి సంబంధించిన రహస్య జ్ఞానాన్ని బోధించాడు. తదుపరి జనకుని వద్ద తాత్త్విక రహస్యాలను మోక్షమార్గాన్ని అభ్యసించమని పంపిస్తాడు. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. ఎప్పుడైనా విద్య అనేది లేదా జ్ఞానం అనేది "అర్హత సాధించి, సంపాదించాల్సిందే" కాని తేరగా లేదా ఉచితంగా పొందేది కాదు. ఉచితంగా వచ్చినది ఏదైనా గుర్తింపును పొందదు. వేదవ్యాసుడు సమర్థుడే అయినా తన కుమారుడు మోక్ష విద్యారహస్యాలను తెలుసుకునేందుకు తాను బోధించక అర్హత కలిగిన జనకుని నియమించాడు.

శుకుడు రాజప్రాసాదాన్ని చేరగానే ద్వారపాలకులు ఆ విషయాన్ని జనకునికి తెలియచేస్తారు. ఆయన శుకునికి అవసరమైన స్వాగత సత్కారాలతో పాటుగా వసతిని ఏర్పాటుచేసేందుకు తన మంత్రిని నియమిస్తాడు. ఆ మంత్రి కూడా జనకుని అంతరంగాన్ని తెలిసిన వాడు కాబట్టి.. శుకుని పరీక్షించాలనే ఆ రాత్రి శుకునికి అంతఃపురంలో వసతిని ఏర్పాటుచేసి "అతి మనోహరులైన చతురాంగనలను" ఆతని సేవలకై నియమిస్తాడు. వారు కూడా తమ శక్తి కొలది శృంగార హావభావ చేష్టలతో వ్యవహరించి అతనిని సమ్మోహ పరిచేందుకు ప్రయత్నిస్తారు. కాని జితేంద్రియుడైన శుకుడు వారి చేష్టలకు కొద్దిగా కూడా చలించక, అలాగని కోపగించక తనకు నిర్దిష్టమైన కార్యక్రమాలను నిర్వహించి విశ్రమిస్తాడు. దీనిని గమనించిన మంత్రి నివేదికను అనుసరించి ఉదయాన్నే జనకుడు వచ్చి యథావిధిగా శుకుని అర్చించి, సకల మర్యాదలు కావించి అతని రాకకు కారణాన్ని ప్రశ్నిస్తాడు. శుకుడు కూడా జనకుని గురువుగా సంభావిస్తూ.. సాష్టాంగంగా నమస్కరించి.. అయ్యా! మీ నుండి మోక్షమార్గంలో కొన్ని సంశయాలను నివృత్తి చేసుకునేందుకై, మా తండ్రి అను-

మతితో వచ్చాను" దయచేసి సందేహాలను తీర్చండి అని ప్రార్థిస్తాడు. జనకుడు కూడా శుకుని జితేంద్రియత్వాన్ని ప్రస్తుతిస్తూ.. శుకుని సందేహాలను తీర్చి పంపిస్తాడు. ఇక్కడ శుకుడు తన అర్హతలను ప్రదర్శించి జనకుని అంటే గురువును మెప్పించి విద్యను ఆర్జించిన విధానాన్ని గుర్తించాలి.

జనక శుక సంవాదంలో ముఖ్యమైనది.. "కథం చ మోక్షః ప్రాప్తవ్యో జ్ఞానేన తపసాథవా" అనే ప్రశ్న. మోక్షసాధనా మార్గంలో ఉత్తమమైనది ఏది? జ్ఞానమా లేక తపస్సా అంటే భగవదుపాసనయా.. ఇది ప్రశ్న. జ్ఞానము అంటే సమగ్రంగా తెలుసుకోవడం. సందేహాలు లేకుండా అనుభవం కలిగిన వారి వద్ద ప్రశ్నలు అడిగి సమాధానాలు సంతృప్తికరంగా పొందడం వల్ల అక్షర జ్ఞానాన్ని పొందుతాము. ప్రశ్నించడం ముందుగా తెలుసుకోవాలి. తదుపరి దానిని ఆచరణలో పెట్టి పరిశీలించి తనకంటూ ఒక మార్గాన్ని ఏర్పరుచుకోవాలి. ఇది జ్ఞానార్జనా విధానం. తదుపరి.. శమము, దమము మొదలైన విద్యలను ఆచరిస్తూ.. జితేంద్రియుడై.. ఏ విధమైన ప్రలోభాలకు లొంగక.. ఒక సమర్థుడైన గురువును ఆశయించి బ్రహ్మతత్త్వాన్ని సమగ్రంగా తెలుసుకోవాలి. అలా తెలుసుకున్న తత్త్వ రహస్యాలను త్రికరణ శుద్ధిగా అంటే మనసా, వాచా, కర్మణా ఆచరణలో పెట్టి, స్వోచిత ("స్వ ఉచిత" తనకు ఉచితమైన) కర్మలను అనుష్ఠిస్తూ, భగవత్ సంకీర్తనలో నిరంతర ధ్యానమగ్నుడు కావాలి. అలాంటివాడు పరబ్రహ్మమును పొందుతాడని చెపుతాడు, జనకుడు. ఇక్కడ చెప్పబడిన "భగవదుపాసన" అనే పదాన్ని గుర్తించాలి. భగవంతుడు అంటే దేవుడు కాడు. దేవుడు అనేది పరిమితమైనది. భావన చేయగలిగిన పరిమితులలో నిలిచిపోయేది. అంతేకాదు.. అది మూర్తిని ఆశ్రయించి వ్యక్తమయ్యేది కాబట్టి అనంతం కాదు.. ఇక భగవంతుడు అనేది అపరిమితము, అవ్యక్తమూ, అనంతమూ కూడా. ఇక ఉపాసన అనేది పూజ, జపము, ఆరాధన లాంటి బాహ్యప్రక్రియలకు అతీతమైనది. నిరంతరం భౌతికంగా ఏ పని చేస్తున్నా ధ్యానం మాత్రం భగవంతునిపై నిలుపుతూ.. అన్ని కర్మల ఫలితాన్నీ భగవదర్పితంగా, కర్తవ్యాలుగా నిర్వహించడం ఉపాసన. ఇలా అన్ని రహస్యాలను బోధించి చివరగా.. "అహం త్వా మనుపశ్యామి యే చాన్యే మనీషిణః".. ఓ శుక యోగీంద్రా! అట్టి యోగ్యతలు పరిపూర్ణముగా నీ యందు ఉన్నవి అంటూ ఆశీర్వదించి పంపిస్తాడు.

తిరిగి మేరుపర్వతం వద్ద నున్న తండ్రి వద్దకు వచ్చిన శుకుడు ఒకనాడు.. తండ్రితో గూడి వేద విద్యను పారాయణం చేస్తుంటాడు. ఆ సమయంలో ధ్యాన నిష్ఠతో వేదాన్ని ఉచ్చరించే శుకుని కంఠ స్వరం నుండి ఒక గొప్పనైన వాయువు వెలువడి ఆ పర్వతాన్ని "అతలాకుతలం" చేస్తుంది. కుతలం అంటే భూమి. ఈ భూమి క్రింద ఆరు లోకాలు ఉన్నవి. వాటిని "అతల, వితల, సుతల, తలాతల, రసాతల, పాతాల లోకాలు" అంటారు. అతల లోకం నుండి కుతలం దాకా అంటే తలక్రిందు లవడంగా చెప్పుకోవాలి. దానినే సాధారణ భాషలో చెప్పుకుంటే అయోమయం కావడం..

లేదా తలక్రిందులవడంగా భావించాలి.

దానిని గమినించిన వ్యాసుడు.. ఒక ప్రళయం విధంగా వెలువడిన ఆ వాయువును కూడా గమనించకుండా వేదాధ్యయనం చేస్తున్న శుకుని ఆపేయమని ఆదేశిస్తాడు. తండ్రి ఆజ్ఞతో ఆ సమాధిస్థితి నుండి బయటకు వచ్చిన శుకుడు కూడా ప్రకృతిలో జరుగుతున్న మార్పులు గమనించి కారణం అడుగుతాడు. దానికి వ్యాసులవారు.. శుకుని వేదోచ్చారణతో అనంతమైన శబ్దతరంగాలు వాయురూపంలో వెలువడ్డాయని.. అవి ఏడు వాయువులుగా వాటి స్వభావాన్ని బట్టి ఉంటాయని అప్పుడు వెలువడిన వాయువు పేరు "పరాహము" అని చెపుతూ.. అది మహావిష్ణువు నిశ్వాస రూపమైనదని చెపుతాడు. మిగిలిన ఆరు వాయువులను పేర్కొంటూ.. "ప్రవహమూ, ఆహవహమూ, ఉద్వహము, సంవహము, వివహమూ, పరివహములు" అంటాడు. అలా చెపుతూ నీ యోగసాధన పరాకాష్ఠకు చేరుకున్నదని చెపుతాడు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి.. ఈ ఎనిమిదింటిని పతంజలి మహర్షి అష్టాంగయోగాలుగా చెప్పాడు. వీటిని సాధించాడు.. కాబట్టే యోగసాధనలో పరాకాష్ఠకు చేరుకున్నాడు, శుకుడు.

సాధారణంగా "మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపురము, అనాహతము, విశుద్ధి, ఆజ్ఞా, సహస్రారం" ఈ ఏడు చక్రాలను చెపుతారు.. వీటికి అదనంగా నాభిచక్రమని, నిర్వాణ చక్రమనీ యోగులు చెపుతారు. ఈ తొమ్మిదింటినీ అధిగమించిన వాడు శుకుడు. మొదటి ఏడూ సమాధి స్థితికి దారిచూపుతాయి. జహ్ను మహాముని చెప్పిన విధంగా ఎక్కవ మంది యోగులు సమాధి స్థితిలో ఆగిపోతారని.. నిజానికి యోగికి అక్కడి నుండే ప్రయాణం ఆరంభమౌతుందని చెపుతారు. తొమ్మిదవది అయిన నిర్వాణ చక్రాన్ని అధిగమించినవారే ఉన్నతత్వాన్ని పొందుతారని యోగుల ఉవాచ.

ఈ ప్రయాణాన్ని సంపూర్ణంగా సాగించిన వాడు శుకుడు. అలా ప్రయాణిస్తున్న కుమారుని ప్రయాణాన్ని గమనించిన వాడు వ్యాసుడు. అందుకే కుమారుడు అనంత చైతన్యంలో లయమయ్యే ప్రక్రియను తెలుసుకుంటూ పుత్రమమకారంతో.. మహా ప్రీతితో "ఒహో కుమార" అంటూ శుకుని వెంబడించాడని.. అప్పటికే అనంతమైన శక్తిలో లయమైన శుకునికి ప్రతినిధులుగా అడవిలోని వృక్షాలు కూడా ఆ పేరును విని తన్మయతతో ప్రతిధ్వనులు చేసాయని, పద్యంలో భావన చేసారు, పోతనగారు.

తాత్త్విక జ్ఞానం, యోగదర్శనం, తపోదీక్ష శుకునిలో సమత్వాన్ని నింపాయి. "సమత్వం యోగముచ్యతే" అన్నారు. ద్వంద్వాలు సహజమైన ఈ సృష్టిలో సమత్వాన్ని దర్శించడం వల్ల అతనికి స్త్రీపురుష భేదం తెలియదు. అవసరం మేరకు తప్ప కర్మాచరణను చేయని స్థితికి వెళ్ళాడు. తప్పనిసరిగా చేయాల్సిన, చేసిన కర్మల ఫలితాన్నీ భగవదర్పితం చేసే భావనారహిత స్థితికి చేరాడు, శుకుడు. అందుకే అతనిని "సముడు"గా పోతనగారు సంబోధించాడు.

నారద మహర్షి వద్ద మోక్షసాధన లాంటి విద్యలు

నేర్చి, "వశీకారావస్థను" సాధించిన మహానుభావుడు, శుకుడు. వశీకారావస్థ అంటే భగవద్గీతలో రెండవ అధ్యాయంలో చెప్పబడిన స్థితప్రజ్ఞత్వంలో ఉన్నత స్థితి. అతనిని "గోస్వామి"గా కూడా వ్యవహరిస్తారు. "గో" అంటే ఇంద్రియములు. వాటికి స్వామి అంటే.. ఇంద్రియాలపై ఆధిపత్యాన్ని సాధించడం వల్ల అతనిని గోస్వామిగా చెపుతారు. ఈనాడు భావోద్వేగాలపై నియంత్రణను సాధించడంగా చెపుతున్నది కూడా ఇంద్రియ నిగ్రహణగానే భావించాలి.

శ్రీశుకులు సాంసారిక ప్రయోజనాల పట్ల భోగాల పట్ల విరక్తి కలిగిన వాడే కాక చిన్నతనంలోనే తాత్త్విక ధోరణి ఒంటబట్టడం మూలంగా సన్యాసిగా మారాడు. పరీక్షిత్తు ముని బాలకుని శాపానుగుణంగా దేహాన్ని విసర్జించాలని నిర్ణయించుకున్నాక ఆయనకు సాంత్వనను ఇవ్వడానికి నారదాది మహర్షులు వచ్చారు. అప్పుడే అక్కడకు వచ్చిన శుకునికి, మహర్షులంతా పరీక్షిత్తుకు భాగవతాన్ని బోధించే బాధ్యతను అప్పగించారు. తన నియమం ప్రకారం ఎక్కడా గోవు పాలుపితికేంత సమయము కూడా నిలవని శ్రీశుకులు భాగవతాన్ని బోధించేందుకు మాత్రం గంగాతీరంలో పరీక్షిత్తు చెంతన ఏడు రోజులు ఉన్నాడు. (ఇంకా ఉంది)

## కాశీమజిలీ కథలు

(38 వ పేజీ తరువాయి)

కళావతి తనను కన్నతల్లిలాగా పెంచిన రాక్షసికి దహనసంస్కారాది కార్యాలను చేసింది. దగ్గరనే ఉన్న సముద్రంలో భార్యాభర్తలిద్దరు శుచిస్నానం చేస్తుంటే కళావతి చేతికున్న నవరత్నఖచితమైన కుడిచేతి కంకణం జారి సముద్రంలో పడింది. దానిని ఒక చేప మ్రింగింది. కళావతి పోగొట్టుకున్న కంకణం సామాన్యమైంది కాదు. అది దేవతాకంకణం. ఒకసారి దేవతలు స్నానానికని భూలోకం వచ్చినపుడు రాక్షసి ఒక దేవత చేతికున్న కంకణాల జతనపహరించి తెచ్చి తన పెంపుడు కూతురు కళావతికిచ్చింది. ఇప్పుడు కళావతి కుడిచేతి కంకణం పోగొట్టుకోగా ఎడమచేతి కంకణం మిగిలింది.

కంకణాన్ని మ్రింగిన చేప వంగదేశప్రాంతంలో ఒక జాలరి వలలో పడింది. బంగారం రంగుతో మెరసిపోతున్న ఆ చేపనా జాలరి ఆ దేశప్రభువైన కందర్పకేతువునకు సమర్పించాడు. దానిని వంటవాళ్లు పాకానికై కోయగా అందునుండి కంకణం బయటపడింది. దానిని చూచిన రాజు ఆశ్చర్యపడుతూ 'ఆహా! ఈ కంకణాన్ని ధరించిన స్త్రీ ఎంతో అపూర్వసౌందర్యవతోయైఉంటుంది కదా!' అని భావించి ఆమెను తెచ్చి యిచ్చిన వారికి తన అర్ధరాజ్యాన్నిస్తా'నని చాటించాడు. దానిని చూచిన ఒక వృద్ధకాంత నేనామెను తెస్తానని వాగ్దానం చేసి తెలియని కాంతను అన్వేషిస్తూ బయలుదేరింది. (ఇంకాఉంది)

# తూర్పు గోదావరి జిల్లా__ చారిత్రిక నేపథ్యం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



(రచయిత విన్నపం--తూర్పుగోదావరి జిల్లా అంటే నేటి భౌగోళిక స్వరూపాన్ని తీసుకో కూడదు. నేడు తూర్పుగోదావరిని మూడు జిల్లాలుగా విభజించారు.వేద కాలంనుండి ఈ మధ్య కాలంవరకు తూర్పుగోదావరి జిల్లా అంటే తూర్పున తుని వరకు, పడమర గోదావరి నది.దక్షిణాన సముద్రం,ఉత్తరాన భద్రాద్రిని కలుపుకొని ,అరణ్యం వరకు ఉన్న నైసర్గిక స్వరూపం తీసుకోవడం జరిగింది. ఇక అసలు విషయానికి వద్దాం)

గోదావరి--ఆవిర్భావం:-----

ఇప్పటి పశ్చిమ గోదావరిలో ఉన్న కొవ్వూరు ప్రాంతంలో గౌతముడు తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. కొంతకాలానికి ఆ ప్రాంతంలో కరవు ఏర్పడింది. అక్కడ తపస్సు చేసుకుంటున్న మహర్షులు అందరు గౌతముని ప్రార్థించారు. గౌతముడు అక్కడి వారికే కాక ఇతర ప్రాంతాలనుండి వచ్చిన మహర్షులందరికి భోజనం ఏర్పాటు చేసాడు.

ఉదయం వరి విత్తనాలు చల్లితే సాయంత్రానికి ధాన్యం పండేవి.ఆ ధాన్యంతో అందరికి భోజనాలు ఏర్పాటు చేసేవాడు. ఈవిధంగా చాలాకాలం గడిచింది. వారిలో కొందరికి గౌతమునిపై అసూయ బయలుదేరింది. ఒక మాయ గోవును సృష్టించి గౌతముని పొలంలోకి విడిచి పెట్టారు. గౌతముడు గోవుని అదలిస్తూ ఒక దర్భను విసిరాడు. గోవు మరణించింది. గోవును సంహరించాడు కనుక గౌతమునికి గోహత్యాపాతకం వచ్చిందని, అతని చేతి భోజనం చేయకూడదని, మహర్షులు నిర్ణయించుకొని, ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోయారు. గౌతముడు గోహత్యా పాతకానికి పరిష్కారం తెలుసుకొని,ఒక నదిని మరణించిన గోవు కళేబరం మీదుగా ప్రవహింప చేయాలని నిర్ణయించుకొని నాసికా త్రయంబకం వెళ్ళాడు. అక్కడ పుట్టిన గోదావరిని ఇక్కడ దాకా తీసుకు వచ్చాడు . గోవును ఉద్ధరించిన నది కనుక ఈ నదిని గోదావరి అని పిలుస్తున్నారు. గౌతముడు ఈ నదిని తీసుకు వచ్చాడు కనుక గోదావరిని గౌతమి అనికూడా పిలుస్తున్నారు.

ఈ ఐతిహ్యానికి ఆధారంగా కొవ్వూరును చూపిస్తారు. గోవు ఊరు కాలక్రమేణ కొవ్వురుగా మారింది . కొవ్వూరుకి పక్కనేఉన్న పశివేదలలో, పశువు మరణ వేదన పడిన ప్రదేశం, అని చెబుతారు. ఈ రెండు ప్రదేశాలు నేటికి సాక్ష్యంగా ఉన్నాయి.

బ్రహ్మ పురాణంలో గౌతమిమాహాత్యం అని ఒక ఖండం ఉంది. ఆ ఖండంలో నాసికాత్రయంబకంనుండి ,ధవిళేశ్వరం వరకు ఉన్న అనేక పుణ్యక్షేత్రాలు వరకు వివరంగా వర్ణించబడ్డాయి. ( ఈ భాగం నాచే తెలుగు వచనంలోకి అనువదించబడింది,). ఈవిధంగా గోదావరి చరిత్ర, వేద కాలంనుండి ,నేటిదాకా అవిఛిన్నంగా కనబడితోంది.

త్రేతాయుగంలో తూర్పు గోదావరి:-------

బ్రహ్మ పురాణంలోని గౌతమి ఖండంలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని వర్ణించారు. చివరిలో సప్తగోదావరి పరి వాహక ప్రాంతాన్ని వర్ణించారు.( లోగడ ఈ పత్రికలో సప్తగోదావరి యాత్ర-అను వ్యాసం ప్రచురించబడింది.పరిశీలించగలరు) . తూర్పుగోదావరిలోని, అల్లవరం మండలంలో కొమరగిరి పట్టణం దగ్గర రామేశ్వరం, లక్ష్మణేశ్వరం, అను గ్రామాలలో రాముడు లక్ష్మణుడు ప్రతిష్టించిన శివలింగాలు ఉన్నాయి.

ఈ లింగాలను రామ,లక్ష్మణులు అరణ్యావాస సమయంలో ప్రతిష్ఠించారని స్థానికులు చెబుతూ ఉంటారు.



తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలుకు దగ్గరగా " సఖినేటి పల్లి" అనే గ్రామం ఉంది. ఈ గ్రామచరిత్రను మా గురువులు, సాహిత్య పరిశోధకులు, అయిన బ్రహ్మశ్రీ వెంపరాల సూర్య నారాయణ శాస్త్రి గారు వివరిస్తూ " శ్రీరాముడు అరణ్య వాసానికి వెడుతూ ఈ గ్రామం దాగ్గరకు వచ్చే సరికి చీకటి పడింది." సఖీ ! నేటి పల్లె " అని అన్నారట.ఈ రాత్రికి ఈ పల్లెలో ఉందామని రామచంద్రుని అభిప్రాయం. అందువలన ఆ గ్రామాన్ని నేటికి సఖినేటి పల్లె అని పిలుస్తున్నారు." అని చెప్పారు . " దీనికి ఆధారం ఏమిటి ? అని అడిగే ధైర్యం మాకు లేదు.

భద్రాచలం ఒకప్పుడు తూర్పుగోదావరిలో ఉండేది. భద్రాచలం దగ్గర పర్ణశాల అనే గ్రామం ఉంది. అక్కడ సీతా,రాములు ఉన్నారని, సీతాదేవి బట్టలు ఇక్కడ ఆరేసుకుందని, స్థానికులు చెబుతూ ఉంటారు. దీనికి పౌరాణిక ఆధారాలు లేక పోయినా ,రామయణం పై పరిశోధన సంస్థవారు రాముడు అరణ్య వాసం చేసిన ప్రాంతాలను గుర్తించి పవర్ పాయిం ప్రజంటేషన్ చేసారు . అందులో భద్రాచలం ఉంది. దాన్నిబట్టి పర్ణ శాలలో రాముని నివాసం సరయినదే.

అలాగే మరొక ఆధారం ."---------పర్ణశాలదాకా "అని మా మిత్రుడు కీ.శే. డా|అనప్పిండి సూర్య నారాయణ యు.జి.సి. వారి సహకారంతో ఒక పరిశోధన గ్రంధాన్నిపచురించాడు. ఆ గ్రంథంలో భద్రాచలం ప్రాంతంలో నివసించే గిజన తెగల సంప్రదాయంలో ఆర్య, ద్రావిడ సంప్రదాయాలు మిళితమై ఉన్నాయని . ఈ ప్రాంతానికి మొదట వచ్చిన ఆర్యుడు శ్రీ రాముడు అని నిర్ధారించాడు.

ద్వాపరయుగంలో తూర్పుగోదావరి------------

మహా భారత కాలం నాటికి అంధకులు అనే ఒక జాతి ఉండేది. ఇక్కడ అంధ శబ్దాన్ని గుడ్డి అనే అర్థం తీసుకోకూడదు." చీకటి" అనే అర్థాన్ని గ్రహించాలి. ఈ ప్రాతం దండకారణ్యం. దట్టమైన అడవులు. ఎప్పుడు చీకటిగానే ఉండేది. అందువలన ఇక్కడ నివసించే ప్రజలను అంధకులు అనిపిలిచేవారు. వీరు సామాన్యులు కారు. వీరుకూడా మహాభారత యుద్ధంలో పాల్గొన్నారు.ఈ అంధ శబ్దాన్నిబట్టే మనలను ఆంధ్రులు అని పిలుస్తున్నారు. తూర్పుగోదావరిలో ఉన్న గోకవరానికి సమీపంలో ఎర్రం పాలెం అనే గ్రామంలో పాండవుల గుహలు ఉన్నాయి. అరణ్య వాస సమయంలో పాండవులు ఇక్కడ ఉన్నారు అని స్థానికులు చెబుతూ ఉంటారు.

బౌద్ధ యుగంలో తూర్పు గోదావరి:-------------

తూర్పుగోదావరి జిల్లా లోని రాజోలు దగ్గరగా ఆదుర్రు అనే గ్రామం ఉంది. అక్కడ బౌద్ధ స్థూపాలు, మట్టి పాత్రలు దొరికాయి. ఇవి మౌర్యుల కాలం నాటివి అయిఉండవచ్చు ,అని పశోధకులు అంటున్నారు. సరి అయిన నిర్ధారణ జరగలేదు. అలాగే రాజమహేంద్రవరానికి ఆనుకొని ఉన్న సారంగధర మెట్టకూడా బౌద్ధ ఆరామమే అని అంటారు. ఇక్కడ జరగ లేదు.

బౌద్ధ జాతక కథలో ఉన్న సారంగధర చరిత్రను తీసుకువచ్చి రాజరాజ నరేంద్రునికి తగిలించారు. ఈ కథ ఆధారంగా అనేక , నాటకాలు , సినిమాలు వచ్చాయి . ఏది ఏమైనా తూర్పుగోదావరిలో బౌద్ధయుగ ప్రభావం ఉందని చెప్పవచ్చు.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు --14వ భాగం

మహాభారతం శాంతిపర్వం ఆరవ ఆశ్వాసంలో ధర్మరాజు శ్రీ శుకుని జన్మవృత్తాంతాన్ని భీష్ముని అడగడం, భీష్ముడు చెప్పడం కనిపిస్తుంది. శుకునికి తండ్రి వేదవ్యాసుడు, తల్లిగా ఘృతాచిని చెప్పుకోవాలి. వేదవ్యాసుడు ఒకసారి శివుని గూర్చి తపస్సు చేసిన సమయంలో శివుడు ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకొమ్మని అడుగుతాడు. దానికి పంచభూతాలతో సమానమైన "సత్వం" గలిగిన కుమారుడు కావాలని అడుగుతాడు, వ్యాసుడు. తథాస్తు అంటూ వెళ్ళిపోయాడు శంకరుడు. శంకరుని వరం ఫలితంగా జన్మించిన వాడు శ్రీశుకులు. శుకుడిని వేదములు వేదాంగాలు లాంటి సాంప్రదాయిక విద్యలు నేర్చుకునేందుకు బృహస్పతి వద్దకు పంపిస్తాడు. తండ్రి వేదవ్యాసులవారు సృష్టికి సంబంధించిన రహస్య జ్ఞానాన్ని బోధించాడు. తదుపరి జనకుని వద్ద తాత్త్విక రహస్యాలను మోక్షమార్గాన్ని అభ్యసించమని పంపిస్తాడు. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. ఎప్పుడైనా విద్య అనేది లేదా జ్ఞానం అనేది "అర్హత సాధించి, సంపాదించాల్సిందే" కాని తేరగా లేదా ఉచితంగా పొందేది కాదు. ఉచితంగా వచ్చినది ఏదైనా గుర్తింపును పొందదు. వేదవ్యాసుడు సమర్థుడే అయినా తన కుమారుడు మోక్ష విద్యారహస్యాలను తెలుసుకునేందుకు తాను బోధించక అర్హత కలిగిన జనకుని నియమించాడు.

శుకుడు రాజప్రాసాదాన్ని చేరగానే ద్వారపాలకులు ఆ విషయాన్ని జనకునికి తెలియచేస్తారు. ఆయన శుకునికి అవసరమైన స్వాగత సత్కారాలతో పాటుగా వసతిని ఏర్పాటుచేసేందుకు తన మంత్రిని నియమిస్తాడు. ఆ మంత్రి కూడా జనకుని అంతరంగాన్ని తెలిసిన వాడు కాబట్టి.. శుకుని పరీక్షించాలనే ఆ రాత్రి శుకునికి అంతఃపురంలో వసతిని ఏర్పాటుచేసి "అతి మనోహరులైన చతురాంగనలను" ఆతని సేవలకై నియమిస్తాడు. వారు కూడా తమ శక్తి కొలది శృంగార హావభావ చేష్టలతో వ్యవహరించి అతనిని సమ్మోహ పరిచేందుకు ప్రయత్నిస్తారు. కాని జితేంద్రియుడైన శుకుడు వారి చేష్టలకు కొద్దిగా కూడా చలించక, అలాగని కోపగించక తనకు నిర్దిష్టమైన కార్యక్రమాలను నిర్వహించి విశ్రమిస్తాడు. దీనిని గమనించిన మంత్రి నివేదికను అనుసరించి ఉదయాన్నే జనకుడు వచ్చి యథావిధిగా శుకుని అర్చించి, సకల మర్యాదలు కావించి అతని రాకకు కారణాన్ని ప్రశ్నిస్తాడు. శుకుడు కూడా జనకుని గురువుగా సంభావిస్తూ.. సాష్టాంగంగా నమస్కరించి.. అయ్యా! మీ నుండి మోక్షమార్గంలో కొన్ని సంశయాలను నివృత్తి చేసుకునేందుకై, మా తండ్రి అనుమతితో వచ్చాను" దయచేసి సందేహాలను తీర్చండి అని ప్రార్థిస్తాడు. జనకుడు కూడా శుకుని జితేంద్రియత్వాన్ని ప్రస్తుతిస్తూ.. శుకుని సందేహాలను తీర్చి పంపిస్తాడు. ఇక్కడ శుకుడు తన అర్హతలను ప్రదర్శించి జనకుని అంటే గురువును మెప్పించి విద్యను ఆర్జించిన విధానాన్ని గుర్తించాలి.

జనక శుక సంవాదంలో ముఖ్యమైనది.. "కథం చ మోక్షః ప్రాప్తవ్యో జ్ఞానేన తపసాథవా" అనే ప్రశ్న. మోక్షసాధనా మార్గంలో ఉత్తమమైనది ఏది? జ్ఞానమా లేక తపస్సా అంటే భగవదుపాసనయా.. ఇది ప్రశ్న. జ్ఞానము అంటే సమగ్రంగా తెలుసుకోవడం. సందేహాలు లేకుండా అనుభవం కలిగిన వారి వద్ద ప్రశ్నలు అడిగి సమాధానాలు సంతృప్తికరంగా పొందడం వల్ల అక్షర జ్ఞానాన్ని పొందుతాము. ప్రశ్నించడం ముందుగా తెలుసుకోవాలి. తదుపరి దానిని ఆచరణలో పెట్టి పరిశీలించి తనకంటూ ఒక మార్గాన్ని ఏర్పరుచుకోవాలి.

(ఇంకా ఉంది)

# వేదాద్రి సిగ మీద యోగ నరసింహుడు



డా॥కె.రామానందం

బ్రహ్మదేవుని వద్ద సోమకాసురుడు వేదాలు దొంగిలించడం, సముద్రంలో దాక్కోవడం, మహావిష్ణువు మత్స్యావతారమెత్తి ఆ రాక్షసుణ్ణి చంపేయటం, వేదాలను కాపాడడం, ఇంతవరకు కథ అందరికీ తెలిసిందే. ఆ తరువాత కథ బ్రహ్మాండ పురాణంలో విశదీకరించబడింది.



సోమకాసురుని చెర నుండి బయటపడ్డ వేదాలు పురుషాకృతులు ధరించాయి. నిత్య సాంగత్యంతో తమను తరింపజేయమని హరిని వేడుకున్నాయి. అతడు కరుణించాడు. నృసింహావతారమెత్తి వారి కోరిక తీరుస్తానన్నాడు. అప్పటిదాకా కృష్ణానదీ గర్భంలో సాలగ్రామ రూపంలో ఎదురుచూడమన్నాడు.

ఆ మాట ప్రకారం నరసింహావతారమెత్తి ప్రహ్లాదుని రక్షించిన తరువాత చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్లతో కూడి కృష్ణానది తీరానికి వేంచేశాడు స్వామి. ఆ విషయం తెలిసిన నదీ గర్భంలోని వేద పురుషులు వేదాచల రూపంలో బహిర్గతం అయ్యారు. నరసింహమూర్తి తన ఐదు అంశలను వేదాద్రి అంతటా ఆవిర్భావి ంపజేశాడు. ఇవే అయిదు అంశలు.

నరసింహావతారంలోని ప్రధానమైన ఉగ్రాంశ జ్వాలా నరసింహ మూర్తిగా వేదాద్రి శిఖరాన వెలసింది. బ్రహ్మదేవుని కోరికను మన్నించి వైష్ణవ సూక్ష్మాంశ కృష్ణానదీ గర్భంలో సాలగ్రామ రూపంలో నిక్షిప్తమైంది. స్వామిని సదా అభిషేకించి తరించే భాగ్యాన్ని కృష్ణవేణికి కలుగజేసింది. ఋష్యశృంగుని కరస్పర్శతో స్వామి యొక్క యోగాంశ యోగానంద నరసింహ రూపంలోనూ, వనదేవత వాంఛ దీర్చటానికి స్వామి యొక్క భోగాంశ లక్ష్మీ నృ సింహ రూపంలోను వేదాచల మధ్య భాగాన ఒకే పీఠం మీద నెలకొన్నాయి. ఇక స్వామి యొక్క పౌరుషాంశ గరుడుని కరుణించి వేదాద్రికి తూర్పు దిక్కున ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గరుడాద్రి మీద వీరనరసింహ రూపంలో వెలసింది.

ఎప్పుడో కృతయుగంలో జరిగిన ఈ సంఘటన అనంతర కాలంలో ఎలా వెలుగులోకి వచ్చిందన్న విషయం కూడా పురాణంలో ఇక్కడి స్థల పురాణంలో ఉంది. కలియుగ ప్రారంభంలో ఋషులందరికీ ఒక అనుమానం

కలిగింది. ధర్మదేవత ఒంటి కాలి మీద ఉంటే ఈ యుగంలో మానవుని తరుణోపాయం ఏమిటా అన్నది వారి మీ మాంస. అందరు కలిసి వ్యాస మహర్షిని అడిగారు. అందుకా బాదరాయ-ణుడు చిరునవ్వుతో సమాధానం చెప్పాడు. కలియుగంతో ముక్తి చాలా సులభం అన్నాడు. తప-స్సులు, యజ్ఞాలు అక్కర్లేదన్నా-రు. భగవన్నామ స్మరణ ఒకటి చాలన్నాడు. సదా శ్రీహరిని కీర్తిం-చమన్నాడు.

అది విని ఋషులందరూ పర-మానందంతో హరికీర్తన చేస్తూ దేశాటన చేస్తున్నారు. అలా వారు కృష్ణానదీ తీరానికి వచ్చారు. ఆ నిర్జనారణ్యంలో వారికి వేదనాదం వినవచ్చింది. అది సామాన్య మానవోచ్చారణ కాదు. అదొక దివ్య నాదం. ఆ నాదం వింటూ వారు ఒక పర్వతం చేరుకున్నారు. అందులోంచి వేదం వినిపిస్తుం-ది. ఆశ్చర్యంతో ఆ పర్వతానికి నమస్కరించారు. కృష్ణలో మునిగి ధ్యానమగ్నులయ్యారు. అప్పుడొక ఒక శరీరవాణి వినిపించింది.

"ఓ ఋషులారా! ఇదే వేదాద్రి. రాశి భూత చతుర్వేదాల అచలాకృ-తి. దీనిపై కొలువున్న నారసింహ పంచాకృతులను సేవించి తరించండి."

ఆ పలుకులతోపాటు వారి మనో-ఫలకం మీద శిఖరాగ్రమందున్న జ్వాలా నరసింహరూపం, నదీ గర్భంలోని సాలగ్రామరూపం, మధ్యలో ఉన్న యోగానందం, లక్ష్మీనరసింహ రూపం దర్శనమి-చ్చాయి. అంతట వారంతా స్వామి పంచాంశలను దర్శించి అక్కడే ఆ కొండ గుహల్లోనే నిరంతర నామ సంకీర్తనతో తరించారట.

ముక్త్యాల ప్రభువుచే పునరుద్ధ-రణ:

అటువంటి సుప్రసిద్ధ పౌరాణిక క్షేత్రమైన వేదాద్రి విజయవాడ-హైదరాబాద్ ప్రధాన మార్గంలో "చిలకల్లు" జంక్షన్‌కు పది కి-లోమీటర్ల దూరంలో కృష్ణానది ఒడ్డున ఉంది. ముక్త్యాల ప్రభు-వైన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి-నాయుడు ఒకే ముహూర్తంలో పునరుద్ధరించిన 108 దేవాల-యాలలో ఇది ఒకటి.

నారాయణ తీర్థుల స్తుతి:

వేదాద్రి ఎదురొడ్డునున్న గింజు-పల్లి నారాయణతీర్థుల అత్తవారి ఊరట. ఒక మారు అత్తవారిం-టికి వచ్చిన తీర్థులవారు తిరుగు ప్రయాణంలో రావిరాల దగ్గర నదిని దాటుతుండగా నది పొంగి నీటిలో మునిగిపోసాగాడట. అప్పటికీ ఆ శరీరవాణి 'సన్యాసం తీసుకో నది దారి ఇస్తుంది' అన్న-దట వెంటనే తీర్థుల వారు మాన-సికంగా సన్యాసించారు. నది దాటి వేదాద్రి చేరుకున్నారు. ఆకస్మికం-గా వారిలో కవితధార పెల్లుబికిం-ది. "వేదాద్రి శిఖరాన నరసింహ మా కలయామి" అనే తరంగం ఆవిర్భవించింది. మందపాటి రామకృష్ణ కవి ఈ విశేషాలన్నిం-టితో 'శ్రీ వేదాచల మహత్యం' అనే గ్రంథాన్ని వెలువరించారు.

ఇటీవల చరిత్రను బట్టి కవిత్ర-యంలోని ఎఱ్ఱాప్రగడ ఈ క్షేత్రా-న్ని దర్శించి ఒక స్తోత్ర దండకా-న్ని పఠించినట్లు తెలుస్తుంది. కవి సార్వభౌముడైన శ్రీనాథుడు 'వేదాద్రి నరసింహ విపుల వక్ష-స్థలీ కల్హారమాలికా గంధలహరి' కారణంగా 'కాశీఖండం' వ్రాశానని చెప్పుకున్నాడు. ఆ స్వామి కరుణ-తోనే నారాయణ తీర్థులు 'శ్రీకృష్ణ లీలా తరంగిణి' రచించి, గానం చేశారు.

ఇక్కడ స్వామివారికి వైఖానస ఆగమానుసారం త్రికాల అర్చ-నలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు వివాహాదులతోపా-టు అన్నప్రాసన, మొక్కులు తీ-ర్చుకుంటుంటారు. ఈ క్షేత్రానికి పాలకుడుగా శ్రీ విశ్వేశ్వర స్వామి వారు ఆలయ ప్రాంగణంలోనే కొలువుండి పూజలందుకుంటు-న్నారు.

అగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర న్రసింహ స్వామి వారు

శుభవ తు మహారాజు పూర్వం పర్వతాకారాన్ని ధరించగా, అది శోభనాచలంగా ప్రసిద్ధి చెందింది. ఆ పర్వత పాదం చెంత మరియు పర్వత పైభాగాన శ్రీ నరసింహ స్వామి వారు, శిరోభాగాన వ్యాఘ్ర-భాదులతో వెలసి భక్తులచే వ్యాఘ్ర న్రసింహమూర్తిగా పూజలను అందుకొంటున్నారు. హరిహర క్షేత్రమైన ఈ శోభనాచలం, కృష్ణా-జిల్లాలో అగిరిపల్లి మండలంలో ఉన్నది.

శోభనాద్రి పశ్చిమంలో వరాహ

పుష్కరిణి ఉంది. దీనిని మహావిష్ణువు ఆది వరాహావతారంలో త్రవ్వినట్లు, అందుకే దీనికి వరాహ పుష్కరిణి అని పేరు వచ్చినట్లు చెబుతారు. అందువల్లనే అక్కిరిపల్లి (కిరి`వరాహం) అయిందనీ అదే క్రమంగా అగిరిపల్లి అయినట్లు కథనం.

స్వామివారి కొలువు ఉండటం వెనుక ఒక కథ ఉంది. పూర్వం శుభవృతు మహారాజు ఈ ప్రదేశంలో శ్రీమహావిష్ణువును గురించి ఘోర తపస్సు చేసాడు. రాజు తపస్సుకు మెచ్చి స్వామివారు వ్యాఘ్ర రూపంలో దర్శనమిచ్చి, కావలసిన వరం కోరుకోమ్మనగా, తన శిరస్సున స్వామి వారు కొలువై ఉండవలసిందిగా రాజు కోరాడు. అప్పుడు స్వామి తన శక్తినంతా ధారపోసినచో అట్లే జరగగలదని సెలవియ్యగా రాజు తన తపశ్శక్తినంతటినీ స్వామివారికి మంత్ర పూర్వకంగా ధారపోశాడు. రాజు మదిలో శివకేశవులిరువురూ తనపై ఆదివశింపవలెనని కోరికగా ఉండేది. అది తెలుసుకున్న స్వామి వారు మరల తపస్సు చేసి పరమశివుని తపిస్తే ఏకకాలంలో తామిరువురం అతనిపై నివసించగలమని చెప్పి అదృశ్యమయ్యారు. మర శుభవ తురాజు దీక్షతో పరమేశ్వరుని గురించి తపస్సు ప్రారంభించాడు. కొంత కాలానికి తపస్సు ఫలించింది. పరమశివుడు ప్రత్యక్షం కాగా రాజు తన కోరికను విన్నవించుకున్నాడు. పరమశివుడు సంతోషంతో తథాస్తు పలికాడు. వెంటనే శుభవ తు పర్వతాకారాన్ని దాల్చగా శ్రీమహావిష్ణువు స్వయంభూ ఉగ్ర నారసింహునిగా వెలిశాడు. ఆ పర్వత శిఖరాగ్రమందు స్వయంభు మల్లికార్జున లింగంగా అవతరించాడు.

శోభనాచలం సుమారు వెయ్యి అడుగులు ఎత్తైన పర్వతం, చుట్టూ ఎటు చూసినా ఆకుపచ్చని తివాచీ పరిచినట్లు పైరు పంటలు, వివిధ వృక్షజాతులతో రమణీయమైన ప్రకృతి ఒడిలో శోభనాచలంపై వివిధ దేవీదేవతల కొలువుదీరి ఉన్నప్పటికీ, ఉగ్ర నారసింహునే శ్రీశోభనాచలస్వామి అని అంటారు. పర్వతం దిగువన ప్రధానాలయంలో శ్రీ శోభనాచల వ్యాఘ్ర నరసింహస్వామి వారు కొలువై ఉండగా, పరిచార దేవతలుగా శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు, శ్రీ గోదాదేవి అమ్మవారు, శ్రీ వేణుగోపాలస్వామి వారు, శ్రీ వరదరాజస్వామి వారు వేరువేరు గర్భాలయాలలో వేంచేసి ఉన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు, సీతారామ లక్ష్మణ స్వామివార్లు ఉపాలయాలు ఉన్నాయి.

ఈ ఆలయం నుండి మెట్ల మార్గంలో పైకి వెడుతున్నప్పుడు ముందుగా శ్రీ భక్తాంజనేయస్వామి వారి ఆలయం తరువాత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం తరువాత లక్ష్మీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయం దర్శనమిస్తుంటాయి. అనంతరం ఏడువందల నలభై సోపానాలను దాటితే ప్రధాన దైవం స్వయంభూ శ్రీ శోభనాచల వ్యాఘ్ర న సింహస్వామి వారి సన్నిధిని చేరగలం. స్వామివారి ముఖాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే, పులి ముఖ కవళికలు కనిపిస్తాయి. స్వామి వారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి, తరించిన పిదప పక్కనే ఉన్న ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవాలి. ఈ రెండు ఆలయాలు ముందు ఒక హోమగుండం ఉంది. శ్రీ రాజ్యలక్ష్మి న సింహస్వామి వారలను సేవించుకున్న పిదప మరో 25`30 సోపానాలను ఎక్కితే పర్వతాగ్రం చేరగలం. పర్వతాగ్రంపై స్వయంభూ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారలను దర్శించితే సకల పాప ప్రక్షాళనమై పవిత్రులమైన అనుభూతి కలుగుతుంది.

వ్యాఘ్ర నృ సింహస్వామి వారికి నిత్య పూజలతో పాటు భోగి పండుగనాడు శ్రీ గోదాదేవి కళ్యాణం, ధనుర్మాసమంతా ధనుర్మాసోత్సవములు, మాఘశుద్ధ పాడ్యమి నుండి రథసప్తమి వరకు మాఘోత్సవం, వైకుంఠ ఏకాదశికి ఉత్తరద్వార దర్శనం, కార్తీక శుద్ధదశమి నుండి చతుర్దశి వరకు బ్రహ్మోత్సవములు, కార్తీక పౌర్ణమికి దీపోత్సవం అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తమ కోరికలను స్వామికి విన్నవించుకుంటారు.

`జై నారసింహ

ధారవాహిక సమాప్తం

# నాణ్యమైన ముక్తికి నాలుగు సోపానాలు



డాక్టర్ . చిలకమర్తి దుర్గాప్రసాదరావు

మానవజీవితంలో ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాలుగు పురుషార్థాలున్నాయి . ఇవి మానవులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చేవి కాబట్టి పురుషార్థాలయ్యాయి. ఇందులో మొదటి మూడు ఆచరించేవి. నాల్గోది పొందేది. నాలుగోదైన మోక్షం పరమానందస్వరూపం, శాశ్వతం, కావడం వల్ల పరమపురుషార్థంగా అంగీకరింపబడుతోంది. ఈ మోక్షసిద్ధికి కర్మ, జ్ఞానం, భక్తి మొదలైన ఎన్నో సాధనాలున్నాయి,

అవన్నీ వినడానికి చదువుకోడానికి బాగానే ఉంటాయి గాని ఆచరణ అంత సులభమేమీ కాదు. కర్మాచరణకు అంగబలం, అర్థబలం; జ్ఞానానికి బుద్ధిబలం; భక్తికి మనోబలం ఎంతో అవసరమౌతాయి. మోక్షమార్గం అంత జటిలమైతే ఇక సామాన్యునకు ఉద్ధారం కలిగే అవకాశమే లేదా అనే సందేహం రావడం సహజం. ఇక పుట్టిన ప్రతివ్యక్తి మోక్షం పొంద డానికి అర్హుడే . అందువల్ల అందరికి మోక్షం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో అతి సులభమైన నాలుగు మెట్లు ఏర్పరిచారు శ్రీ శంకరులు.వారి మాటల్లోనే చెప్పాలంటే:

గేయం గీతా నామసహస్రం
ధ్యేయం శ్రీపతి రూపమజస్రం
నేయం సజ్జనసంగతిరనిశం
దేయం దీనజనాయ చ విత్తం .

మొదటి మెట్టు భగవద్గీత చదవడం. రెండోమెట్టు నారాయణుని ఎల్లప్పుడూ ధ్యానం చెయ్యడం . మూడోమెట్టు మంచి వారితో స్నేహం చెయ్యడం. ఇక నాలుగో మెట్టు శక్తి కొలది పేదసాదలకు దానధర్మాలు చెయ్యడం . ఈ నాల్గు మెట్లు ఎక్కితే సంసారబంధం నుంచి విముక్తుడై మోక్షం పొందడం ఖాయం . వీటిని గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాం. ఇవి ఒక సంస్కృతికి గాని ఒక మతానికి గాని పరిమితమైనవి కావు. అందరికి సంబంధించినవి, ఆచరణ యోగ్యమైనవి.

మొదటి మెట్టు గీతాధ్యయనం: వేదాలు సాక్షాత్తుగా సృష్టికర్త ముఖం నుంచి వెలువడ్డాయి. అటువంటి వేదాల సారాంశం ఉపనిషత్తులైతే ఉపనిషత్తుల సారాంశం భగవద్గీత. ప్రపంచంలోని అన్ని ధార్మికగ్రంథాల కంటే గీత విలక్షణమైనది. మిగిలిన గ్రంథాలు మానవుని అభ్యున్నతి కోసం ఒక్కొక్క ప్రత్యేకమైన మార్గాన్ని సూచించాయి. గీత అలా కాకుండా వివిధ మార్గాలు వివరించి ఎవడు ఏ మార్గం అనుసరించినా ఫలితం ఒక్కటేనని, చివరకు పరమాత్మను చేరుకుంటాడని స్పష్టం చేసింది. కాబట్టి భగవద్గీత చదవడం, చక్కగా అర్థం చేసుకోవడం, అందులో చెప్పినవి ఆచరణలో పెట్టడం వల్లనే పూర్తిగా ప్రయోజనం నెరవేరుతుంది. కాబట్టి ఒకవ్యక్తి తాను ఏమతానికి చెందిన వాడైనా తన మతానికి సంబంధించిన పవిత్ర గ్రంథాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుని ఆచరించాలి. ఇది మొదటి మెట్టు .

రెండవ మెట్టు ఇష్ట దైవాన్ని ధ్యానం చెయ్యడం:

భగవంతునకు ఒక నిర్దిష్టమైన రూపం అంటూ ఏదీ లేదు . అంతా తానే అన్నీ తానే. ఈ ప్రపంచాన్ని సృష్టించేవాడు (Generator), నడిపించేవాడు ( Operator), లయం చేసేవాడు ( Destroyer ) ఆయనే. ఆయన ఆదిమధ్యాంతరహితుడు . అటువంటి పరతత్త్వానికి మన వీలుననుసరించి ఒక రూపం, పేరు కల్పించుకోవడం తప్పులేదు గాని అవే గొప్పవనుకోడం మిగిలినవి హీనమనుకోడం మాత్రం చాల తప్పు. ప్రపంచంలోనే మొట్టమొదటి గ్రంథమైన ఋగ్వేదం పరమేశ్వరుడు ఒక్కడే అని, ఆయనను భిన్న భిన్న వ్యక్తులు భిన్న భిన్న రూపాలలో పేర్కొంటున్నారని ‘ ఏకం సద్విప్రా:

బహుధా వదంతి' అనే మాటల్లో వివరించింది. బంగారంతో చేసిన ఆభరణాలు ఎన్నో పేర్లతో. ఎన్నో రూపాలతో భిన్నంగా కన్పించినా మూల రూపం బంగారం అంతట సమానమే. భగవంతుడు ఎన్ని పేర్లతో ఉన్నప్పటికి మూల భూతమైన సచ్చిదానంద స్వరూపం ఒక్కటే. కాబట్టి ప్రతి-వ్యక్తి ఇతర మతాల వారితో విభేదించకుండ తాను నమ్మిన దైవాన్ని నిండు మనస్సుతో ఆరాధించడమే రెండవ మెట్టు. అంతే గాక మరో విశేషం ఏమిటంటే భగవంతునికి ప్రపంచానికి భేదం లేదు. ఏ విధంగా సాలెపురుగు తనలోని ఒక పదార్థంతో సాలె గూడు నిర్మించి దాని కంటే వేరుగా కూడా ఉంటుందో అలాగే భగవంతుడు తనను తానే ప్రపంచంగా సృష్టించుకుని దానికి భిన్నంగా కూడ ఉంటాడు. అందుకే ఈ లోకానికి సేవ చేస్తే లోకేశ్వరునికి చేసినట్లే. అలాగే తాను నమ్మిన దైవాన్ని అంతట అందరి యందు చూడ గలగడం కూడ అసలు సిసలైన భక్తిగా మన పెద్దలు పేర్కొన్నారు.

మూడవమెట్టు మంచివారితో స్నేహం:

మంచి వారితో స్నేహం బుద్ధి-మాంద్యాన్ని తొలగించి మంచి మార్గం వైపునకు నడిచేలా చేస్తుంది. మంచి వారితో స్నేహం చెయ్యడం వల్ల మానవునకు రాగ-ద్వేషాలు నశిస్తాయి. రాగద్వేషాలు నశిస్తే మోహాలు తొలగిపోతాయి. మోహాలు తొలగిపోతే మనస్సు నిశ్చలమౌతుంది. ఆ నిశ్చలమైన తత్త్వమే జీవన్ముక్తి అని అంటారు శ్రీ శంకరాచార్యులు.

సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చల తత్త్వం, నిశ్చలతత్త్వే జీవన్ముక్తి:

ఇక నాల్గవ మెట్టు దీనజనులను ఆదుకోవడం:

సాటి మనిషిగా తన వారిని, దీన జనులను ఆదుకోవడం మానవుని కనీస కర్తవ్యం . అది చేదోడు వాదోడుగా గాని అవసర-మైన వస్తువులను సమకూర్చడం ద్వారా గాని కావచ్చు. సమాజంలో దానధర్మాలు చేసే వాళ్ళు చాల మంది ఉంటారు . కాని వాటి వెనుక ఉండే ఉద్దేశాలు మాత్రం వేరు. దానం మూడు విధాలు . ఎదుటి వారి అవసరాలను తెలుసుకుని, సకాలంలో చేసే దానం సాత్త్విక దానం. ఇది ఇచ్చేవారికి పుచ్చుకునేవారికి తప్ప మూడో వ్యక్తికి తెలియదు. ఇది ఉత్తమమైన దానం. ఇక కొంతమంది గొప్ప కోసమో, కీర్తి ప్రతిష్ఠల కోసమో దానధర్మాలు చేస్తూ ఉంటారు . ఇది రాజసికం . ఉదాహరణకు కొంతమంది వ్యక్తులు కలిసి ఒక గుడికి ఒక ఫ్యాను దానం చేస్తారు . అదెప్పుడు తిరగకూడదు. ఎందుకంటే అది తిరిగితే దాని పైన వ్రాయించుకున్న వాళ్ళ పేర్లు కన్పించవు. ఇది రాజసికం. ఇది కూడ కొంతవరకు నయమే . ఎందుకంటే దాతల సమక్షంలో అవి ఉపయోగించలేక పోయినా వాళ్లు లేని సమయంలో అవి ఉపయోగించు కోవచ్చు. ఇక తామసిక దానం చాల దారుణమైనది . ఇది వెంట్రుక విసిరి కొండను రాబట్టడం వంటిది. సాధారణంగా రాజకీయనాయకులు ఇటువంటి దానాలు చేస్తూ ఉంటారు . ఎన్నికల ముందు ఓటర్లకు వందో , వెయ్యో విసిరి గెలిచాక కోట్లాది రూపాయలు రాబట్టు కుంటారు. ఇది దానం కానే కాదు . ఒకవేళ దానం అనుకుంటే అది అధమాధమం.

కాబట్టి దానం చెయ్యడం ఎంత ముఖ్యమో ఎవరికి ఎప్పుడు దానం చెయ్యాలో తెలుసుకోవడం కూడ అంతే ముఖ్యం . లేకపోతే అది అపాత్ర దానమౌతుంది. వర్షం పంటపొలంలో కురిస్తే ప్రయోజనం గాని పెంట కుప్పమీదో, సముద్రంలోనో కురిస్తే ప్రయోజనం లేదు కదా!. అందువల్ల సమాజంలోని దీన జనులను గుర్తించి వాళ్ళను తగిన సమయంలో ఆదుకోవాలి.

1. పవిత్ర గ్రంథాలు చదవడం
2. ఇష్టదైవాన్ని స్మరించడం
3. సజ్జన సాంగత్యం
4. దీనజనులను ఆదుకోవడం

ఈ నాల్గు మార్గాలు అందరికి అందుబాటులో ఉన్నవి. అందరు అనుసరించ దగినవి. కాబట్టి ప్రతి వ్యక్తి తాను ఏ మతానికి చెందినవాడైనా, ఏ సంస్కృతికి చెందినవాడైనా ఆయా మతాలకు సంబంధించిన పవిత్ర గ్రంథాలను చదివి, అర్థం చేసుకుని ఆచరిస్తూ , ఇష్టదైవాన్ని ఆరాధిస్తూ , మంచి వారితో స్నేహం చేస్తూ , దీనజనులకు సహాయసహకారాలు అందిస్తూ పరమపురుషార్థమైన ముక్తిని పొందగలడు. ఇంతకంటే సులభమైన ఉపాయం మరొక్కటి లేదు.


హనుమత్ జయంతి నాడు  భక్తుల సందోహం


ఇస్లామాబాద్ లో శాంతి చర్చలు (?)

RNI No. TELTEL/2011/39497 APRIL2026 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st April Date of Posting:8th April




Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.